


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 109 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 29-05-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నేను మౌనంగా ఉండడం వాళ్లకు నచ్చడం లేదు

### టీడీ జనార్ధన్‌తో భేటీ యాదృచ్ఛికమే

అమ్ముడుపోయానన్న జగన్ ఆరోపణలను ఖండించిన విజయసాయిరెడ్డి

వైసీపీలోని ఓ కోటరీయే తనపై దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ

కృష్ణ గారి కుటుంబంతో ఉన్న అనుబంధంతోనే ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్లానని వెల్లడి

లిక్కర్ స్కామ్‌లో తనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన

ఈ జన్మలో టీడీపీలో చేరనని వ్యాఖ్య



వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై ఆ పార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను తెలుగుదేశం పార్టీకి గానీ, చంద్రబాబుకు గానీ అమ్ముడుపోలేదని, మిగతా 2లో

## రేవంత్‌వి ప్రతీకార రాజకీయాలు



ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అభద్రతా భావంతో ప్రతీకార రాజకీయలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు.

కేటీఆర్‌కు ఫార్ములా ఈ కేసులో ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డిపై ఆయన ధ్వజమెత్తారు.

హైదరాబాద్ : ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అభద్రతా భావంతో ప్రతీకార రాజకీయలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. కేటీఆర్‌కు ఫార్ములా ఈ కేసులో ఏసీబీ మిగతా 2లో

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

### పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుంది

వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అద్భుత ప్రసంగం

ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు విజన్‌తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపు

విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలని వ్యాఖ్య

కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు.



కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఆయన ఘన స్వాగతం పలికారు. తాను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చానని.. ఆ తరువాత గాజువాక ప్రజానీకం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా..రాష్ట్ర అధ్యక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో మిగతా 2లో

## చంద్రబాబు తర్వాత లోకేషే మా నాయకుడు



- కడప పసుపుమయం అయిపోయింది.
- ఎటు చూసినా పచ్చని తోరణాలు, పసుపు జెండాలే దర్శమిస్తున్నాయి.
- టీడీపీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే మహానాడు కడప వేదికగా ప్రారంభం కాబోతోంది. మిగతా 2లో

## ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి

యువగళం, అన్నదాత, స్త్రీ శక్తి, పేదల సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

కార్యకర్తే అధినేతగా మారాలనేదే తన ఆకాంక్ష అన్న సీఎం

కడప లో జరుగుతోన్న మహానాడు పండగ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు టీడీపీ చీఫ్, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ ఎమోషనల్ ట్వీట్ చేశారు

అందులో ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం తెలుగుదేశం కార్యకర్తల సొంతమని ప్రస్తావించారు.

ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి అని.. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగుదేశం పవిత్ర కర్తవ్యమని అన్నారు.

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మహానాడు పండుగ సందర్భంగా పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

"ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం టీడీపీ కార్యకర్తల సొంతం.

ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి" అని కార్యకర్తల ఉత్సాహాన్ని, యువత ప్రాముఖ్యతను కొనియాడారు.

### టీడీపీ విశ్వరూప సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది

### ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కడపలో తొలి మహానాడు

### టీడీపీ శ్రేణులకు చంద్రబాబు శుభాకాంక్షలు

### ప్రజాసేవకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

కడప లో జరుగుతోన్న మహానాడు పండగ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు టీడీపీ చీఫ్, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ ఎమోషనల్ ట్వీట్ చేశారు. అందులో ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే మిగతా 2లో



## పరాకాష్టకు రెడ్ బుక్ పాలన



- గుండ్లపాడు జంట హత్యలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు.
- చంపిన వారు, చనిపోయిన వారు ఇద్దరూ టీడీపీ నేతలే.. ఇదే విషయాన్ని జిల్లా ఎస్పీ కూడా చెప్పారు.
- జూలకంటి అనుచరులు హత్యలు చేస్తే పిన్నెల్లిపై కేసులు పెడతారా" అంటూ విడదల రజిని నిలదీశారు.

గుంటూరు: గుండ్లపాడు జంట హత్యలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చంపిన వారు, చనిపోయిన వారు ఇద్దరూ టీడీపీ నేతలే.. ఇదే విషయాన్ని జిల్లా ఎస్పీ కూడా చెప్పారు. మిగతా 2లో

## హార్వర్డ్‌పై పోరాటంలో విజయం సాధిస్తా

హార్వర్డ్ యూనివర్సిటీకి , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగానికి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.




హార్వర్డ్ యూనివర్సిటీకి , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగానికి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.ఆ విశ్వవిద్యాలయానికి అందాల్సిన 3 బిలియన్ డాలర్లను దక్కకుండా చేసే అంశాన్ని మిగతా 2లో

## శాంతి చర్చలు జరిగినా రష్యా దాడులు కొనసాగిస్తుంది

మూడు రోజుల్లో 900 లకుపైగా రష్యా డ్రోన్ల దాడి జరిగిందన్న జెలెన్ స్కీ

రష్యా కట్టడికి అమెరికా, యూరప్‌లు కఠిన ఆంక్షలు విధించాలని వినతి

పుతిన్, జెలెన్ స్కీలపై ట్రంప్ మండిపాటు



ఇస్తాంబుల్ వేదికగా శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ, రష్యా తమ దేశంపై దాడులను విరమించడం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## స్కూలు భవనంపై ఇజ్రాయెల్ దాడులు

36 మంది దుర్మరణం

గాజాపై ఇజ్రాయెల్ దాడులు నానాటికీ ఉధృతమవుతున్నాయి.



దెయిర్ అల్‌బలా: గాజాపై ఇజ్రాయెల్ దాడులు నానాటికీ ఉధృతమవుతున్నాయి. దాడుల్లో 46 మంది మృతి చెందారు. దరాజ్ ప్రాంతంలో పునారావస కేంద్రంగా మారిన పాఠశాల భవనంపై జరిగిన దాడిలోనే 36 మంది మిగతా 2లో

## చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి ఒక కీలుబొమ్మ




- చంద్రబాబు, మోదీ కనుసన్నల్లో రేవంత్ పాలన కొనసాగుతోందన్న జగదీశ్ రెడ్డి
- తెలంగాణలో దోపిడీ రాజ్యమేలుతోందని ఆరోపణ
- రాష్ట్ర నదీ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని మండిపాటు మిగతా 2లో

## నిందలు.. దందాలు.. చందాలు..

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు.. నిధులు, నియామకాలు నినాదమైతే... ప్రతిపక్షంపై నిందలు.. బిల్డర్లు, కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు పంపడమే సీఎం రేవంత్ రెడ్డి విధానామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

అధికారం కోసం అబద్ధపు హామీలతో నాలుగు కోట్ల మంది ప్రజలను దారుణంగా మోసగించారని, కాంగ్రెస్ అభయ హస్తం మ్యానిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసమని విమర్శించారు.

గద్వాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎసలో చేరారు.

తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### ఇదే రేవంత్ విధానం: కేటీఆర్

### పైకప్పు నిర్మించలేనోళ్లు.. విమర్శిస్తున్నారు



హైదరాబాద్, : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు.. నిధులు, నియామకాలు నినాదమైతే... ప్రతిపక్షంపై నిందలు.. బిల్డర్లు, కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు పంపడమే సీఎం రేవంత్ రెడ్డి విధానామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

## ఐఎండీ అలర్ట్.. ఆ రాష్ట్రాల్లో భారీ వర్షాలు



- దేశంలో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది.
- మహారాష్ట్ర, గోవా, సౌత్, కర్ణాటకకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. మిగతా 2లో

# హార్వర్డ్‌పై పోరాటంలో విజయం సాధిస్తా




పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు."హార్వర్డ్‌కు 3 బిలియన్ డాలర్లను దక్కకుండా చేసే అంశాన్ని పరిశీలిస్తున్నా. ఆ మొత్తాన్ని దేశంలోని ట్రేడ్ స్కూల్స్‌కు బదిలీ చేయాలని భావిస్తున్నా. అమెరికాకు ఇది గొప్ప పెట్టుబడి అవుతుంది. విదేశీ విద్యార్థులకు సంబంధించిన జాబితాను యూనివర్సిటీ ఇంకా అందించలేదు. దాని కోసం ఎదురుచూస్తున్నా. దేశానికి ముప్పు రాకుండా ఉండటం కోసం బిలియన్ డాలర్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత కూడా ఉన్మాదులు, అమెరికాను ఇబ్బందులు పెట్టాలనుకునే వారు ఇంకా ఉన్నారా? అని తెలుసుకోవడం కోసం ఈ జాబితా ఉపయోగపడుతుంది. అప్పుడే అలాంటివారిని దేశంలోకి మళ్లీ రాకుండా నియంత్రించగలం. హార్వర్డ్‌పై మా ప్రభుత్వం విజయం సాధిస్తుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.ఇటీవల హార్వర్డ్ యూనివర్సిటీకి అందించే నిధుల్లో ట్రంప్ కోత విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏకంగా విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఉన్న అనుమతిని రద్దు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఈ విశ్వవిద్యాలయం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ట్రంప్ చర్య అనైతికమని, నిబంధనలు ఉల్లంఘించడం అవుతుందని హార్వర్డ్ ఆరోపించింది. "ఒక్క సంతకంతో యూనివర్సిటీలోని మొత్తం విద్యార్థుల్లో పావువంతు మందిని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది" అని వెల్లడించింది. దీనిపై విచారణ జరిపిన ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి.. ట్రంప్ నిర్ణయాన్ని నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల వివరాలను తెలుసుకోవాలనుకుంటున్నామని ట్రంప్ ఆదివారం తెలిపారు. ఆయా దేశాలు వారి విద్యార్థుల చదువు కోసం ఎలాంటి సొమ్ము చెల్లించడంలేదని వ్యాఖ్యానించారు.

## శాంతి చర్చలు జరిగినా రష్యా దాడులు కొనసాగిస్తుంది



క్షిపణులు, డ్రోన్లతో రష్యా ఉక్రెయిన్‌పై దాడులను కొనసాగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజుల్లో 900లకు పైగా రష్యా డ్రోన్లతో దాడి జరిగిందని ఆయన పేర్కొన్నారు. రష్యాను నిలువరించేందుకు అమెరికా, యూరప్ దేశాలు కఠిన ఆంక్షలు విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉక్రెయిన్‌పై శనివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు రష్యా భారీ వైమానిక దాడులకు పాల్పడింది. యుద్ధం ప్రారంభమైన ఈ మూడు సంవత్సరాలలో ఇదే అతిపెద్ద వైమానిక దాడిగా తెలుస్తోంది.ఈ పరిణామంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుతిన్ ఇష్టానుసారంగా ప్రజలను చంపుకుంటూ పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని పుతిన్ భావిస్తే, అది అంతిమంగా రష్యా పతనానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు.అదే సమయంలో, జెలెన్‌స్కీపై కూడా ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. జెలెన్‌స్కీ తన దేశానికి మేలు చేసే విధంగా మాట్లాడటం లేదని, ఆయన మాట్లాడకుండా ఉంటేనే మంచిదని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

## స్కూలు భవనంపై ఇజ్రాయెల్ దాడులు



ప్రాణాలు కోల్పోయారు. 55 మందికి పైగా గాయపడ్డారు. అందులోని వారంతా నిద్రలో ఉండగానే తెల్లవారుజామున మూడుసార్లు దాడులు జరిగాయి. వాటి ధాటికి అంటుకున్న మంటల్లో చాలామంది నిస్సహాయంగా కాలిపోయారు. ఉగ్రవాదులు పాఠశాల నుంచి పని చేస్తున్నందునే దాన్ని లక్ష్యం చేసుకున్నట్టు ఇజ్రాయెల్ చెప్పింది. పౌరుల మరణాలకు హమాస్ కారణమని ఆరోపించింది. జాబాలియాలో ఓ ఇంటిపై జరిగిన దాడిలో ఐదుగురు మహిళలు, ఇద్దరు పిల్లలు సహా ఒకే కుటుంబానికి చెందిన 15 మంది మరణించారు. మరోవైపు గాజాలో మానవతా సహాయాన్ని అమెరికాకు చెందిన సంస్థకు అప్పగించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నాలు తీవ్రతరం చేసింది. సోమవారం నుంచి సహాయం ప్రారంభించింది.

## చంద్రబాబు తర్వాత లోకేషే మా నాయకుడు




కడప పసుపుమయం అయిపోయింది. ఎటు చూసినా పచ్చని తోరణాలు, పసుపు జెండాలే దర్శమిస్తున్నాయి. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే మహానాడు కడప వేదికగా ప్రారంభం కాబోతోంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఘన విజయం తర్వాత జరుగుతోన్న తొలి మహానాడును మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడపకు క్యూ కట్టారు.మూడు రోజుల పాటు కొనసాగే మహానాడుకు సుమారు 5 లక్షల మంది హాజరవుతారని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాభివృద్ధిపై మహానాడులో చర్చిస్తామని అన్నారు. లోకేష్ కు పూర్తిగా పార్టీ పగ్గాలు అప్పగించడపై వేచి చూడాల్సిందేనని తెలిపారు. చంద్రబాబు తర్వాత లోకేషే తమ నాయకుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు మేలు చేసేలా మహానాడులో చర్చ ఉంటుందని అన్నారు. మహానాడుకు వచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు.

## పరాకాష్టకు రెడ్ బుక్ పాలన



జూలకంటి అనుచరులు హత్యలు చేస్తే పిన్నెల్లిపై కేసులు పెడతారా" అంటూ విడదల రజిని నిలదీశారు. రాజకీయ కక్షతో అక్రమంగా పిన్నెల్లి బ్రదర్స్‌పై కేసు నమోదు చేశారని ఆమె ధ్వజమెత్తారు. %"రాష్ట్రంలో ఏడాది కాలం నుంచి అరాచకం రెడ్ బుక్ పాలన నడుస్తోంది. ఇప్పుడు రెడ్ బుక్ పాలన పరాకాష్టకు చేరింది. నాలుగు రోజుల క్రితం మాచర్ల నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఆధిపత్య పోరులో మర్డర్ జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలుగుదేశం వారే చంపారని చెబుతున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాస్ చంపిన వారు, చనిపోయిన వారు ఇద్దరు తెలుగుదేశం పార్టీకి చెందిన వారే అని ప్రకటించారు.డబుల్ మర్డర్లకు ఉపయోగించిన కారు వెనక జూలకంటి బ్రహ్మారెడ్డి అనే స్టిక్కర్ కూడా ఉంది. చనిపోయిన వారు చంపిన వారు ఇద్దరు తెలుగుదేశం పార్టీ వారి అయినప్పుడు ఈ కేసులో పిన్నెల్లి బ్రదర్స్‌కు ఏంటి సంబంధం?. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడిపై అక్రమంగా కేసు బనాయించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ సర్వీస్ ను ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ సర్వీస్ మారుస్తున్నారు. వెంటనే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు పై పెట్టిన అక్రమ కేసును తొలగించాలి. లేకపోతే న్యాయ పోరాటం చేస్తాం" అని విడదల రజిని హెచ్చరించారు.

కట్టుకథలతో కేసులో ఇరికించారు..

మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఆధిపత్య పోరుతో ఇద్దరు మర్డర్ అయ్యారు. చంపింది తెలుగుదేశం నాయకులు.. చనిపోయింది తెలుగుదేశం నాయకులే అని పల్నాడు %ఎస్పీ% ప్రకటించాడు. కట్టుకథలతో అద్భుతంగా ఫిర్యాదు ఇచ్చారు. అక్రమంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆయన సోదరుడిని కేసులో ఇరికించారు.

# ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి

ఉత్సాహం తెలుగుదేశం కార్యకర్తల సొంతమని ప్రస్తావించారు. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి అని.. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగుదేశం పవిత్ర కర్తవ్యమని అన్నారు. ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడున్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు.అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నామని.. తెలుగుదేశం పరీక్షలను ఎదుర్కొన్న ప్రతిసారీ విజేతగానే నిలిచిందని తెలిపారు. గడచిన ఎన్నికల్లో టీడీపీ విశ్వరూప సందర్శనం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుపుకుంటున్న మహానాడును తొలిసారి కడపలో నిర్వహించ తలపెట్టామని తెలిపారు. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకితమవుతూ 'యువగళం'కు ప్రాధాన్యతనివ్వాలని, 'అన్నదాతకు అండగా' నిలవాలని, 'స్త్రీ శక్తి'కి పెద్దపీట వేయాలనే తన సంకల్పమని అన్నారు. 'పేదల సేవలో' నిరంతరం శ్రమించాలని, 'తెలుగు జాతి విశ్వఖ్యాతి' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని, 'కార్యకర్తే అధినేత'గా మారాలనే నూతన మార్గదర్శకాలతో ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి.. అదే నా ఆశ..ఆకాంక్ష అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మహానాడు పండుగ సందర్భంగా పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కడపలో జరుగుతున్న ఈ తొలి మహానాడు ఎంతో కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.చంద్రబాబు నాయుడు 'ఎక్స్' ఖాతా ద్వారా తన సందేశాన్ని పంచుకున్నారు.

"ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం టీడీపీ కార్యకర్తల సొంతం. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి" అని కార్యకర్తల ఉత్సాహాన్ని, యువత ప్రాముఖ్యతను కొనియాడారు. తెలుగు వారి కీర్తిని ప్రపంచవ్యాప్తం చేయడం తెలుగుదేశం పార్టీ పవిత్ర కర్తవ్యమని నొక్కి చెప్పారు. "ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.గతంలో తెలుగుదేశం పార్టీ ఎదుర్కొన్న అనేక పరీక్షలను విజయవంతంగా అధిగమించిందని గుర్తుచేస్తూ "తెలుగుదేశం పరీక్షల్ని ఎదుర్కొన్న ప్రతిసారీ విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూప సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.ఈ మహానాడు సందర్భంగా కొన్ని ముఖ్యమైన లక్ష్యాలపై దృష్టి సారించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. "ప్రజా సేవకు పునరంకితమవుతూ 'యువగళం'కు ప్రాధాన్యమివ్వాలని, అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. 'స్త్రీ శక్తి'కి పెద్దపీట వేయాలని, 'పేదల సేవలో' నిరంతరం శ్రమించాలని, 'తెలుగు జాతి విశ్వఖ్యాతి' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అని తన సందేశంలో వివరించారు.పార్టీలో కార్యకర్తల పాత్రను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ""కార్యకర్తే అధినేత'గా మారాలనే నూతన మార్గదర్శకాలతో, ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి. అదే నా ఆశ.. ఆకాంక్ష" అని చంద్రబాబు నాయుడు తన మనోగతాన్ని స్పష్టం చేశారు.ఆయన శ్రీకారం చుట్టారు. గట్టుతుమ్మన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ కులగణన 50 రోజుల్లో పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని ఆయన కుమార్తె కవిత ఇప్పుడు చెబుతోందని.. కానీ రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లోనే ఈ దెయ్యాలను వదిలించుకొని ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని భట్టి ఎద్దేవా చేశారు. రెండు దశాబ్దాలపాటు రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన ప్రణాళికను తాము తయారు చేస్తున్నామన్నారు. 'మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల కేసీఆర్ వద్దకు ఎవరూ రావట్లేదని ఆయన బాధపడుతున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ పోతుందని కేసీఆర్ దుష్ప్రచారం చేశారు. అప్పట్లో మేము సవాల్ చేశాం. చెప్పినట్లుగానే డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుదుత్పత్తి చేస్తున్నాం'అని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్లుగా మరో 50 ఏళ్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం ప్రణాళికలను రచిస్తోందని భట్టి చెప్పారు. 2029%-%30 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భవిష్యత్ తరాలకు మిగులు విద్యుత్ అందిస్తామని.. ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను అమ్మే స్థాయికి ఎదుగుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఏటా రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లో రూ. 200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ. 18 కోట్లతో నిర్మించనున్న 8 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన బహిరంగ సభలో పాల్గొన్నారు. పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తిచేసి సాగునీరు అందించడమే ప్రజాప్రభుత్వ ఎజెండా అని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ల భూసేకరణ నిధులను వెంటనే విడుదల చేస్తామన్నారు.

# నిందలు.. దందాలు.. చందాలు..



కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని విర్రవీగిన రేవంత్‌రెడ్డి ప్రపంచ సుందరి పోటీలకు వచ్చినవారికి ఆయన కట్టిన కట్టడాలనే చూపిస్తూ తిరుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రం దివాలా తీసిందని స్వయంగా ముఖ్యమంత్రి చెప్తే ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన సన్నాసులకు వచ్చే ఉప ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమన్నారు. గద్వాల ఎమ్మెల్యే మోసం చేసి వెళ్లినా అక్కడి ప్రజలు మాత్రం బీఆర్ఎస‌తోనే ఉన్నారని పేర్కొన్నారు. జూన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.

కేటీఆర్ ఆరోపించారు. అధికారం కోసం అబద్ధపు హామీలతో నాలుగు కోట్ల మంది ప్రజలను దారుణంగా మోసగించారని, కాంగ్రెస్ అభయ హస్తం మ్యానిఫెస్టో ఈ శతాబ్దపు అతిపెద్ద మోసమని విమర్శించారు. గద్వాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారికి గులాబీ కండువా

పైకప్పు నిర్మించలేనోళ్లు.. విమర్శిస్తున్నారు

భవనం పైకప్పునే సరిగ్గా నిర్మించలేకపోయిన వాళ్లు.. కాళేశ్వరం గురించి విమర్శలు చేయడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బహిర్గతం చేయడానికి సాధారణ వర్షం చాలంటూ సోమవారం ఎక్స్ వేదికగా రెండు వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో 430 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వేస్టేషన్ అయినా.. ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా.. బీజేపీ మార్కు అభివృద్ధిని చెప్పడానికి మే నెలలో కురిసిన సాధారణ వర్షం సరిపోతుందని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు. బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మే నెలలో కురిసిన సాధారణ వర్షపాతం బహిర్గతం చేసిందని ఎద్దేవా చేశారు. భవనం పైకప్పునే సరిగ్గా నిర్మించలేకపోయిన వాళ్లు.. కాళేశ్వరం గురించి మాట్లాడుతున్నారంటూ వీడియోను షేర్ చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా..'బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బహిర్గతం చేయడానికి సాధారణ వర్షం చాలు.. హైదరాబాద్‌లో 430 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బీజేపీ మార్క్ 'అభివృద్ధి'ని చెప్పడానికి సాధారణ వర్షం సరిపోతుంది. బీజేపీ ప్రభుత్వం సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం.. కానీ, బీజేపీ వాళ్లు కాళేశ్వరం గురించి మాట్లాడుతున్నారు. బీజేపీ ప్రవేశపెట్టిన షేప్ షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన సరికొత్త డిజైన్లను ఏ ఏజెన్సీ పరిశీలిస్తుందో చూడాలి మరి?!' అంటూ సెటర్లు వేశారు.

## నేను మౌనంగా ఉండడం వాళ్లకు నచ్చడం లేదు

తనపై కావాలనే కొందరు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీలోని ఓ కోటరీయే తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని, తనను రెచ్చగొట్టి, పార్టీకి, జగన్‌కు నష్టం కలిగించేలా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు.తాను మౌనంగా ఉండటం వైసీపీలోని ఒక వర్గానికి నచ్చడం లేదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. "నాపై సోషల్ మీడియాలో అబద్ధపు పోస్టులు పెట్టారు. నన్ను కెలకటం మరియు ఇరిటేట్ చేయటం వల్ల నేను తప్పనిసరి పరిస్థితుల్లో రియాక్ట్ అవుతున్నాను" అని తెలిపారు. తన స్పందన వల్ల జగన్‌కు నష్టం కలగాలని కొందరు కోరుకుంటున్నారని, వారే తనను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. "రాజకీయ అనుభవం లేని ఈ కోటరీ అనాలోచిత చర్యల వల్ల పార్టీలో నంబర్ 2 ప్రాధాన్యత కావాలనుకుంటున్న వారికి ప్రయోజనం ఉండవచ్చేమో కానీ జగన్ గారికి ఎలాంటి ప్రయోజనం ఉండదు" అని అభిప్రాయపడ్డారు.గత నాలుగేళ్లుగా తనను అవమానిస్తున్నారని, తనకు సంబంధం లేని స్కాముల్లో మరోసారి తనను బలిపశువును చేయాలని ఆ కోటరీ నిర్ణయించుకుందని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "లేని అభాండాల్ని నా నెత్తి మీద మరోసారి వేసుకోలేక బయటకు వచ్చాను" అని అన్నారు. 2011లో తనపై 21 కేసులు వేసుకున్నానని, ఇప్పుడు కూడా జగన్ గారు నేరుగా అడిగి ఉంటే, కోటరీ ద్వారా రుద్దే ప్రయత్నం చేయకుండా ఉంటే, సంబంధం లేకపోయినా బాధ్యత తీసుకునేవాడినేమో అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ కోటరీయే తనకు వెన్నుపోటు పొడిచిందని, మూడు తరాలుగా వైయస్ కుటుంబానికి సేవ చేసిన తనను, ఆ కోటరీ మాటలు నమ్మి జగన్ పక్కన పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఎవరో కోటరీ చేసిన నేరాలను తన నెత్తిన వేసుకుంటే సాయిరెడ్డి మంచోడు, అలా చేయకుంటే చెడ్డవాడు అవుతాడా? అలా చేయకుంటే వెన్నుపోటుదారుడు అవుతాడా? అలా చేయకుంటే టీడీపీకి అమ్ముడు పోయిన మనిషి అవుతాడా?" అని విజయసాయి ప్రశ్నించారు.

ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్లడంపై వివరణ

తాను ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఇంటికి వెళ్లిన మాట వాస్తవమేనని విజయసాయిరెడ్డి అంగీకరించారు. స్వర్గీయ కృష్ణ గారి కుటుంబంతో తనకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందని, తన కుమార్తె వివాహానికి కూడా వారందరూ హాజరయ్యారని గుర్తుచేశారు.

## రేవంత్‌వి ప్రతీకార రాజకీయాలు

నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డిపై ఆయన ధ్వజమెత్తారు. కట్టుకథలు కల్పించి పెట్టిన కేసులు కోర్టుల్లో, ప్రజా క్షేత్రంలో నిలబడవన్నారు. సత్యమే గెలుస్తుందని, తామంతా కేటీఆర్‌కు అండగా ఉన్నామని హరీశ్‌రావు ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అడుగడుగునా అవస్థ పడుతున్నారని, అకాల వర్షాలవల్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే రైతన్నల కన్నీటి గోస చూడాల్సి వస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు.ధాన్యం కొనుగోలు చేయాలని అడిగిన రైతులపై పోలీసుల దాష్టీకం అన్యాయమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులపై పగబట్టిన ప్రభుత్వం పంటల సాగుకు పెట్టుబడి లేకుండా చేసిందని, కష్టాలకోర్చి పండించిన పంటను కొనకుండా ఆలస్యం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో అన్నదాతలకు బేడీలు, పోలీసుల పిడిగుద్దులు తప్ప సాధించిందేమీ లేదన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదని, దీన్ని గుర్తుంచుకోవాలంటూ హరీశ్‌రావు రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు.

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం: పల్లా శ్రీనివాసరావు

పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అనుక్షణం భుజం తట్టి సహకారం అందిస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహానాడులో మొదటి ప్రసంగం చేస్తుండడాన్న తన జీవితంలో మరచిపోలేనని తెలిపారు. ఇది తనకు దక్కిన గౌరవం ఒక్కటే కాదని.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి తానే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కాగా, కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అపోహలు లేవనెత్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ, ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతమని తెలిపారు. నందమూరి తారక రామారావు ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారని... కానీ, 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో' అనే నినాదం మొదలైందన్నారు. అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలన్నారు. టీడీపీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు ద్వారా.. యువ నాయకత్వం లోకేశ్ ద్వారా వచ్చాయని, కీర్తిశేషులు ఎన్‌టీఆర్ ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ ఆచంద్రార్కం కొనసాగుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి ఒక కీలుబొమ్మ




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారారని, ప్రధాని మోదీ ఆడించినట్లు ఆడుతున్నారని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. "కేసుల భయంతో రేవంత్ రెడ్డి మోదీ కాళ్లు మొక్కుతుంటే, మంత్రులు కమీషన్ల కోసం చంద్రబాబుతో పైరవీలు చేసుకుంటున్నారు" అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌కు దోచిపెట్టే కుట్ర జరుగుతోందని, కృష్ణా నది ఇప్పటికే దోపిడీకి గురైందని, బనకచర్ల ద్వారా గోదావరి జలాలను తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణ నీటిని దోచుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కళ్లెదుటే అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. పాలన చేతకాకపోతే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక దొంగలు పడ్డారని, ఎవరికి దొరికింది వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ దోపిడీలో భాగస్వాములేనని ఆయన విమర్శించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూర్ గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ తడిసి మొలకెత్తిన వడ్లను పరిశీలించారు. అరవై రోజులు గడిచినా ప్రభుత్వం వడ్లు కొనకపోవడం దారుణమని, రైతుల కష్టాలు పాలకులకు పట్టడం లేదని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, "దుక్కి దున్నాల్సిన సమయంలో రైతులు ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొంది. కాంటాలైన ధాన్యాన్ని కూడా మిల్లుల్లో బేరాలాడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. లారీల కోసం రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాలతో పాటు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని, తక్షణమే ఐకేపీ కేంద్రాల్లోని ప్రతీ గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఐఎండీ అలర్ట్.. ఆ రాష్ట్రాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్: దేశంలో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. మహారాష్ట్ర, గోవా, సౌత్, కర్ణాటకకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన ఐఎండీ.. ముంబైలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. కర్నాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటక తీర ప్రాంతాల్లో మరో ఐదు రోజులపాటు రెడ్‌అలర్ట్ అమల్లోనే ఉంటుందని అధికారులు ప్రకటించారు. మంగళూరు సిటీలో చాలా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. దక్షిణ కన్నడ జిల్లాలో కొండప్రాంతాల్లో స్వల్పస్థాయిలో కొండచరియలు విరిగిపడిన ఘటనలు నమోదయ్యాయి.

రెడ్ అలర్ట్ రాష్ట్రాలు: మహారాష్ట్ర, గోవా, సౌత్, కర్ణాటక

ఆరెంజ్ అలర్ట్ రాష్ట్రాలు: కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్

ఆంధ్రప్రదేశ్: శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు

తెలంగాణ: ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు

దక్షిణమధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. నైరుతి సీజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడే ఉపరితల ఆవర్తనం, అల్పపీడనాలు, వాయుగుండాలు, తుపానుల ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈసారి రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించిన మర్నాడే అల్పపీడనం ఏర్పడటంతో భారీ వర్షాలు కురవొచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఏపీలోని శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో రానున్న మూడు రోజులు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల భారీ, ఇంకొన్ని చోట్ల అతిభారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు

**చిలకలూరిపేట మే 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మన అందరి అభిమాన నాయకుడు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు పుట్టిన రోజు సందర్భంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ కంచర్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో గురువారం నాడు ప్రత్తిపాటి గార్డెన్ లో నిర్వహించనున్నట్లు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు పేర్కొన్నారు,బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రెండున్నర దశాబ్దాలుగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఏట లక్షల రూపాయలు వెచ్చించి వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ సౌజన్యంతో మెడికల్ క్యాంపు లు నిర్వహించి పార్టీలకు అతీతంగా పేదలకు ఉచితంగా వైద్య సహాయం అందించటం



జరిగిందని తెలిపారు,గురువారం జరగబోయే 36 వ మెడికల్ క్యాంపు ను పెదకాకాని శంకర కంటి వైద్యశాల సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు.తనను ఆదరించి అభిమానించి ఆశీర్వచనాలు అందిస్తున్న నియోజకవర్గ ప్రజలకు పార్టీలకతీతంగా అండగా నిలువాలన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ,పేద వారికి ఒక వరం లా ఈ మెగా కంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నారని అన్నారు.వైద్య సహాయం కోసం వచ్చే వారికి భోజన ఏర్పాటు కూడా చేయడం జరిగిందని. కంటి శస్త్ర చికిత్సలు చేయించుకోదలచిన వారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రత్తిపాటి పుల్లారావు గారికి ఆశీస్సులు అందించాలని కోరారు. మెడికల్ క్యాంపు కు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు. రేషన్ కార్డు ఏదైనా జిరాక్స్ కాపీ తీసుకొని రావాలని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు. మాధవ్ సింగ్.మహమ్మద్ రఫీ . మజారుద్దీన్,మస్తాన్ వలి .తాహిర్. యాసిన్.తదితర పార్టీ నాయకులు ఉన్నారు..

# ఘనంగా అన్న ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



**వేపాడ మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన వేపాడలో నిర్వహించిన జయంతి వేడుకలలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, పలువురు వక్తుల మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుతెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు అని పేద ప్రజలకు కూడు,గూడు,గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడని కొనియాడారు. అలాగే అన్నగా ఆడ బిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచి,పౌర సరఫరాల ద్వారా కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చిన మహనీయుడు అన్నారు.అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటేనని నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలనే సంకల్పమే ఆయన చిరకాల వాంఛని అన్నారు.చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్ అని, ఆనాటికి ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమేన ని.అలాంటి మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నారన్నారు. సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకే ఆకీర్తి ప్రతిష్టలు దక్కుతాయని కొనియాడారు.ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జోహార్ ఎన్టీఆర్ జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,టిడిపి సీనియర్ నాయకులు కోన సత్యరావు, వేచలపు రామకృష్ణ,కోటాన అప్పలనాయుడు, రంది మహేశ్వర రావు,నిరుజోగి అమ్మ తల్లి నాయుడు,రంభ శంకర్రావు, గోకాడ నాగభూషణం, ఏడువాక అప్పలనాయుడు శానాపతి దేవుళ్ళు, ఆదపరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చరిత నేటి తరతరాలకు స్పూర్తినిస్తుంది మార్గదర్శకంగా నిలుస్తుంది మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు

ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు









**చిలకలూరిపేట మే 28 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి పార్టీ నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు,అనంతరం ర్యాలీగా వెళ్ళి 9వ వార్డు పరిధిలోనీ నెహ్రు నగర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కే బి రోడ్డులో ఉన్న అన్నా క్యాంటీన్ లో షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు,తదనంతరం ఎన్.ఆర్.టి. సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, 27వ వార్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని 27 వ వార్డు నాయకులు కార్యకర్తలు విశ్వనాథ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నా తెలుగు ప్రజల హృదయాల్లో నేతగా నిలిచిన దివంగత నందమూరి తారకరామారావు 102వ జయంతిని నేడు దేశం ఘనంగా స్మరించుకుంటోందనీ అభిప్రాయపడ్డారు, చలన చిత్ర రారాజు గా రాజకీయ రంగంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలకు నాంది పలికిన దివంగత నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అని పలువురు వక్తలు కొనియాడారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీ స్థాపించిన 13 నెలలకే అధికారం చేపట్టి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ,కిలో 2 రూపాయలకు బియ్యం పంపిణీ.పక్కా గృహాల నిర్మాణం చదువుకునే పిల్లలకు మధ్యాహ్నం భోజన పథకం తో పాటు జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తుల సమాన హక్కు లాంటి పేద ప్రజలకు ఉపయోగ పడే సంచలనమైన నిర్ణయాలను తీసుకొని రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చేసిన కృషి తరతరాలకు స్పూర్తినిస్తూనే ఉందని ఆయన జయంతి నీ పురస్కరించుకొని పలువురు వక్తలు స్మరించుకున్నారు. ఆయన చేసిన అద్భుతమైన పాత్రలు, ప్రజా సేవలో ఆయన చూపిన దార్శనికత, నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఆయన నాయకత్వం, సినిమా రంగంలో ఆయన చేసిన పాత్రలు, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచాయని గుర్తు చేశారు. సమాజం పట్ల ఆయన దార్శనికతను నెరవేర్చడానికి చంద్రబాబు నాయుడు అచంచలమైన కృషి చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట ఎన్టీఆర్ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందని తెలిపారు,ఆయన బాటలోనే ఆయన తనయుడు యువ నేత లోకేష్ ఎన్టీఆర్ స్ఫూర్తిని చంద్రబాబు నాయుడు పట్టుదలను పుణికి పుచ్చుకొని తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పుట్టిన తెలుగుదేశం పార్టీ కి రథ సారథిగా, పార్టీకి పట్టుకొమ్మలైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తన సారథ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను భవిష్యత్తు నాయకుడిగా ఇనుమడింప చేస్తారని ఆశాభావం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలక కార్యకర్తలు నాయకులు తర తరాలుగా ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు ఆశయాల సాధన కోసం కృషి చేస్తూనే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ ప్రతిపక్ష మాజీ నాయకుడు జమాల్ బాషా , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభాని , తూబాటి శ్రీహరి , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గు మల్లి సాంబశివరావు ,షేక్ అబ్దుల్ మజీద్, షేక్ అజారుద్దీన్ ,మజారుద్దీన్ .మాధవ్ సింగ్.పూర్ణ సింగ్,రియాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నజురునిసా బేగం ,కౌన్సిలర్లు జంగా సుజాత. కునాల ప్రమిల,బేరింగ్ మౌలాలి.నల్లమోతు సాంబశివరావు. మాజీ కౌన్సిలర్ మారుబోయిన శ్రీనివాసరావు, జానీ మేస్త్రి.ఐటీడీపీ పట్టణ అధ్యక్షుడు అమరామణి. ఐ టీడీపీ ప్రధాన ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టుపల్లి మాణిక్యాలరావు, ఫ్రాన్సిస్. బడే మియా .దాసు.బొల్లయ్య. రూరల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి.తుబాడు గ్రామ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు. నాయకులు. వివిధ హెూదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా పట్టణ మహిళా నాయకులు జరిన సుల్తానా. అమరా రమాదేవి, పోపురి లక్ష్మి. అనితా భాయి. తదితర తెలుగు మహిళా నేతలు పాల్గొని ఎన్టీఆర్ జయంతి కార్యక్రమం విజయవంతం చేశారు, ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన 27 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ వెంకటమ్మ.సింహం సాయి, కందకట్ల శ్రీనివాసరావు, కొండెబోయిన మహేష్, సయ్యద్ అమీర్ భాష ,పూల మధు, షేక్ కాలేషావలి , అందెలా సుమంత్, షేక్ నాగురు బ్యాటరీ. సయ్యద్ జానీ. షేక్ జానీ మీసేవ. షేక్ నాగూర్. కోర్నపాటి వాసు. కాపారపు మణి. పూలపాటి సుబ్బు. కటారి సుధాకర్. మానేపల్లి సుధాకర్. అబ్దులా వరం శ్యామ్. రమేష్ సమీర్ చింటు యాషిన్ లకు పార్టీ నాయకులు అభినందించారు

# ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిఏ డీఎస్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

హాజరై కేక్ కట్ చేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ



**కాకినాడ జిల్లా, కడప జిల్లా, జగ్గంపేట, కడప మే 28 (అఖండ భూమి న్యూస్):** కడప కృష్ణ ఇన్ హెూటల్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శి డి ఎస్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిలుగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. కాట్రావులపల్లి ఎం ఎన్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో కాకరపల్లి కామేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా జ్ఞాపిక అందించారు. అనంతరం మహానాడుకు వెళ్లిన ప్రతినిధులందరూ ప్రసాద్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, అడపా భరత్ బాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య, కురుకూరి చౌదరి, కంచుమర్తి రాఘవ, కందుల వినయ్, విజయ్, పాలకుర్తి ఆదినారాయణ, వెంపాటి రాజు, గల్లా రాము, మహిళా శక్తి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో కప్పగంతుల పోటీ నిర్వహణ




**దుంబ్రిగుడ మే 28 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని శాఖ గ్రంధాలయంలో గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత చిన్నారులతో కప్ప గంతుల పోటీలను నిర్వహించారు. వేసవి క్రీడా పోటీల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు జ్ఞాపిక బహుమతులను అందజేయనున్నట్టు ఆమె చెప్పారు. వేసవి క్రీడా పోటీలను స్థానిక చిన్నారులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో చిన్నారులు, సిబ్బంది కమ్మిడి సుబ్బారావు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు క్రీస్తు శేషులు అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు గురించి వివరిస్తూ అటువంటి నాయకుడు మన రాష్ట్రానికి ఉండడం ఎంతో గర్వకారణం అని నాతవరం మండలం మండల ప్రజా పరిషత్ ఏఓపి పార్థసారథి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామీణ విస్తరణ అధికారి ఎన్ వి ఎస్ మూర్తి సీనియర్ అసిస్టెంట్ ఎం వి ఎస్ ఎన్ ప్రసాద్ మండల పరిషత్ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# నాతవరం మండలం నుండి మహానాడుకు






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నుండి కడప జిల్లాలో జరుగు మహానాడుకు వివిధ గ్రామాల నుండి తొండొపుతుండాలుగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మహానాడు ఏర్పాట్లు చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని మహానాడుకు విచ్చేసిన కార్యకర్తలకు అన్ని సౌకర్యములు ఏర్పాటుచేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ బాబు కి నాతవరం మండలం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాతోరీరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మే 28 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆఫ్జాల్ అధ్యర్యంలో అన్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో ఎదురులేని కథానాయకుడిగా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా తెలుగు జాతికి ఆత్మగౌరవాన్ని, తెలుగు భాషా సంస్కృతికి గౌరవాన్ని తీసుకువచ్చిన మహనీయుడిగా బడుగు బలహీనవర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించిన అభ్యుదయవాదిగా పేదల సంక్షేమానికి బాటలు వేసిన ప్రజా నాయకుడిగా అన్న స్వర్గీయ నందమూరి తారకరామావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు..తారకరాముడా తెలుగు నేల ఉన్నంత కాలం.. మీ కీర్తి అజరామరం..మీ జీవితం..తరతరాలకు స్ఫూర్తిదాయకం..మీ జన్మదినాన మహానాడు వేదికగా యావత్ తెలుగు ప్రజల తరపున శతకోటి వందనాలు సమర్పిస్తున్నాం. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆఫ్జాల్ మండల నాయకులతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు శ్రీ లక్కింరాజు వెంకటపతి రాజు కనుమూరి సాంబమూర్తి రాజు నిజాం దీనబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రజాక్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు జోహార్ ఎన్టీఆర్..!!

# ఎన్టీఆర్ సేవలు అజరామరం



**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగువారికి, పేద ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చేసిన సేవలు అజరామరం అని కూటమి నాయకులు వ్యాఖ్యానించారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఎంపీడీవో రాజు, ఏవో ప్రకాష్, కూటమి నాయకులు ఈదల నల్లబాబు, సాలి సత్యనారాయణ, రామానుజుల శేషగిరిరావు, అనసూరి గోవిందరాజు, నీటి వినియోగదారుల సంఘం డైరెక్టర్ శ్రీను, గుత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం

ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ.




**వేపాడ మే 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. బుధవారం యోగా శిక్షణ మాస్టర్ ట్రైనర్ పి వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యోగా శిక్షణా తరగతులకు హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ జూన్ 21న యోగడే సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరిగే యోగడే కార్యక్రమానికి పాల్గొంటారన్నారు. దీనికి,అనుగుణంగా ప్రతి పంచాయతీలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో సచివాలయం పరిధిలో ఉన్న సిబ్బందికి మండల స్థాయిలో ఐదు రోజులు శిక్షణ ఇవ్వబడుతుందని. వీరు సచివాలయం పరిధిలో ప్రజలకు యోగ నేర్పిస్తా రన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏ.ఒ.మహేష్, ఆయుష్ డాక్టర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు బైక్ ఢీ. మహిళా మృతి



**జి.మాడుగుల, మే 28 (అఖండ భూమి న్యూస్):** బంధువుల అంత్యక్రియకు వెళ్లి ద్విచక్ర వాహనం లో తిరిగి వస్తున్న సమయం లో ఎదురుగా వస్తున్న బస్సు కొక్కిరా పల్లి ఘటి రోడ్ లో బుధవారం ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గూడెం మండలం, పాములాయి గ్రామానికి చెందిన పాంగి జుంబే(52)తో పాటు ఆమె భర్త పాంగి రాజు, పాంగి భంగురు ద్విచక్ర వాహనంపై ఒడిశాలోని బిల్లిగూడ కు బయలుదేరారు. బిల్లిగూడాలో తమ బంధువు మృతి చెందడంతో దహన సంస్కరణలు చేసి తిరుగు ప్రయాణం అయ్యారు. జి.మాడుగుల మండలం, కొక్కిరపల్లి ఘాట్ మార్గంలో పాడేరు డిపోకు చెందిన అరకు,విజయనగరం బస్, ద్విచక్ర వాహనం మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైక్ బోల్తా పడింది. అందులో మహిళ తుళ్ళి బస్సు చక్రాల కింద పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మలుపు వద్ద బస్ హారన్ మోగించలేదని, వేగంగా వచ్చి బైక్ ను ఢీ కొట్టిందని భర్త తెలిపారు. భర్త రాజు కళ్ళముందే భార్య మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు భర్త రాజు పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాతవరంలో ఎన్టీఆర్ జయంతి ఘనంగా నిర్వహించిన

టిడిపి మండల నాయకులు







**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో గల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం నాతవరం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరకు సత్యనారాయణ నందిపల్లి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారు ఆత్మగౌరవం కోసం ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని ప్రతి పేద మధ్యతరగతి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే అది అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయలకే బియ్యం వృద్ధులకు వితంతువులకు దేశంలో ఎక్కడా ఎన్నడు లేని విధంగా పెన్షన్ పథకం ప్రవేశపెట్టడం బలహీన బడుగు వర్గాలకు గృహ నిర్మాణం కింద ఇండ్లు ఇండ్ల స్థలములు మంజూరు చేయడం ఆయన ఘనతని ఆయన బాటలో మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మరల ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి సంక్షేమం ప్రతి గ్రామంలో జరగడానికి దోహత పడుతుందని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నీ మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ సింగంపల్లి సన్యాసి దేవుడు మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లో వ చింతకాయల శ్రీను తాండవ ప్రాజెక్ట్ డి సి నెంబర్ పారుపల్లి వరహాలు బాబు అనే దాసు యిటం శెట్టి సీతారం కుంద్రపు అప్పలనాయుడు పారుపల్లి వెంకటరమణ పిన్ని రెడ్డి జోగారావు గోవిందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూల్ వద్దు! ప్రభుత్వ స్కూల్ ముద్దు!

కవయిత్రి,"మంజుల పత్తిపాటి"



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 28 (అఖండ భూమి న్యూస్):** చదువుకునుటకు ఆసక్తి, జ్ఞాపకశక్తి చాలు కార్పొరేట్ స్కూళ్ళల్లో ర్యాంకులు విజ్ఞానానికి కొలమానం కాదని గుర్తించండి ..! విద్యార్థులలో ప్రతిభను వెలుగులోకి తెచ్చే విధానం కావాలి అని గుర్తించండి..! కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!కార్పొరేట్ స్కూళ్లు పూట పూటకు పరీక్షలు పెట్టి విద్యార్థులను యంత్రాల్లా తయారు చేస్తూ...చదువాలి అన్న ఆసక్తి లేకుండా చేస్తున్నాయి..! సమయస్ఫూర్తిలేని చదువులు మనకెందుకు చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..! కార్పొరేట్ స్కూళ్లు బండెడు హెూమ్ వర్క్ ఇచ్చి చిన్నారుల చిట్టి మెదడుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి..! విలువలు నేర్పిన విద్య చిన్నారులకు కావాలి..! చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..! కార్పొరేట్ స్కూళ్లు అధునాతన బిల్డింగ్స్ చూపిస్తూ డాంబికత్వం ప్రదర్శిస్తూ అధిక ఫీజులు వసూలుచేస్తూ స్పెషల్ క్లాసులు అంటూ గంటల కొద్దీ పాఠాలు చెప్తూ పిల్లల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారు..! చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..! కార్పొరేట్ స్కూళ్లు వసూలు చేసే అధిక ఫీజుల వల్ల తల్లితండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోయి పిల్లల భవిష్యత్తు మధ్యలోనే తుంచేస్తున్నారు..! చదువుకొనకండి కార్పొరేట్ స్కూళ్ళల్లో చదువుకొండి ప్రభుత్వ స్కూళ్ళల్లో..!

# కిషోరీ బాలికలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి




**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** కిషోరీ బాలికలు ఋతుక్రమ సమయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని పరిశుభ్రత పాటించడం ద్వారా వైరస్ సంబంధిత వ్యాధుల నుంచి సంపూర్ణ ఆరోగ్య రక్షణ పొందాలని పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీ అధికారులు ఎన్.లక్ష్మీస్నేహ, బి,అనంత రామకృష్ణ, డి.సాయికిషోర్ అన్నారు. ప్రపంచ ఋతుక్రమం ఆరోగ్యం%-%పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్యారోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో కిషోరీ బాలికలకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. ఋతుక్రమ సమయంలో యుక్త వయస్సుకు వచ్చిన కిషోరీ బాలికలు పాటించాల్సిన నియమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కిషోరీ బాలికల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రతి ఉన్నత పాఠశాలలో తప్పనిసరిగా శానిటరీ నాప్కిన్స్, ఐఎఫ్ఎల్ మాత్రలు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. అనంతరం ఆయా గ్రామాల హెల్త్ క్లీనిక్ పరిధిలో కిషోరీ బాలికలతో కలిసి వైద్యారోగ్య సిబ్బంది భారీ ర్యాలీలు నిర్వహించి ఋతుక్రమంలో బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సీహెచ్‌ఏ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి,రాజా, బి.సూర్యనారాయణ, హెచ్‌వీలు పి.ఉమ, ఆర్.బాలామణి, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు



**రంగారెడ్డి మే 28 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ కాంటెస్ట్ డ్‌కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. తెలంగాణ రాష్ట్ర బీసీఐకి వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా సుఖ సంతోషాలతో జీవించి సమాజంలో బ్రతుకుతూ మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తూ నిండుగా నూరేళ్ల సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా మరియు అష్టైశ్వర్యాలతో సమాజ సేవ చేస్తూ చల్లగా బ్రతికి మంచి పేరు తెచ్చుకొని అమ్మానాన్నల పేరు నిలబెట్టాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించడం జరిగింది. శేరిలింగంపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అందెల సత్యనారాయణ యాదవ్ రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా వర్ధిల్లాలని సమాజ సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని ప్రార్థించారు. మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో బిరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న సత్యనారాయణ యాదవ్ అశోక్ ఆటో యూనియన్ కార్యదర్శి అభిమానులు యువ నాయకులు స్నేహితుల పాల్గొని పెద్దల ఆశీర్వదిస్తూ స్నేహితులు హ్యాపీ బర్త్డే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,

# డెంగ్యూ బాధితురాలికి సకాలంలో రెండు యూనిట్ల ప్లేట్ లెట్స్ అందజేత

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న రెహానా బేగం (31)కు తెల్ల రక్త కణాల సంఖ్య పడిపోవడంతో అత్యవసరంగా వారికి ఏ పాజిటివ్ తెల్ల రక్త కణాలు కావాలని డాక్టర్లు తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడం తో వెంటనే స్పందించి లింగంపేట్ మండలానికి చెందిన రమేష్,రాజు లు వెంటనే స్పందించి సకాలంలో రక్త కణాలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ రక్తం అవసరం ఉన్నా బాధితులకు అందజేయడం జరుగుతుందని.ఈ మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని ఆపదలో ఉన్న వారికి అందజేసిన ఘనత కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ కి దక్కిందని అన్నారు.సకాలంలో రక్తాన్ని అందజేయకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో ఉంటాయని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలకు అభినందనలు తెలియజేశారు.అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికీ రక్తం కావాలంటే 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్నపత్ని గంగాధర్,టెక్నీషియన్లు ప్రమోద్,నూర్ సింగ్,పోశెట్టి లు పాల్గొనడం జరిగింది.

# మాదిగ హక్కుల దండోరా రాష్ట్రఉపాధ్యక్షునిగ కాంపెల్లి రాజాం నియామకం



**బెల్లంపల్లి మే 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ రైల్వే రడగంబాల బస్తికి చెందిన కాంపెల్లి రాజాంను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట్ల సునీల్ నియకమా పత్రం అందజేశారు.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట్ల సునీల్ మాట్లాడుతూ...మాదిగ హక్కుల దండోరా పునర్నిర్మాణంలో భాగంగా జిల్లా కమిటీ అభ్యర్థన మేరకు కాంపెల్లి రాజాంను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినట్టు రేగుంట్ల సునీల్ వెల్లడించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాంపెల్లి రాజాం అయన బాధ్యతలు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తూనే ఆదిలాబాద్ జిల్లాలో మాదిగ హక్కుల దండోరా ఉద్యమ బాలేపేతానికి కృషి చేయాలన్నారు.ఉద్యమ కార్యక్రమాల నిర్వహణ కార్యాచరణ అమలుచేయడంలో కాంపెల్లి రాజాంకు సహకరించాలని ఉద్యమ శ్రేయిభిలాషులను,అన్ని వర్గాల పెద్దలను అయన కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కాంపెల్లి రాజాంకు రాష్ట్ర కమిటీ తరుపున శుభాకాంక్షలు కాంక్షలు తెలియజేసారు...

# చొప్పెల్లలో ఘనంగా జరుగుచున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు







**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు బుధవారం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో హెూమ కార్యక్రమాలు ఘనంగా జరుగుచున్నవి. రెండవరోజైన బుధవారం ఉదయం గణపతి పూజాది గవ్యాంతమార్జనలు, వాస్తు పూజ,వాస్తుహెూమం, వాస్తుబలి, పర్యగ్నికరణము,లక్షణోద్ధారణ, శాలాబలిహరణ పూజలు జరిగినవి.సాయంత్రంఉదకశాంతి జలాధివాసము జలాధి వాసాంగ హెూమములు, శాలాబలిహరణ, నీరాజన మంత్రపుష్పములు అనంతరం పూజలో కూర్చున్న దంపతులకు తీర్థప్రసాదములు ఇచ్చినారు.ఈ సందర్భంగా ఆలయ పునః నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని గ్రామస్తులు, దాతల సహకారంతో అత్యంత వైభవంగా నిర్మించిన నూతన ఆలయం, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కోసం సువర్ణ, యంత్ర, బింబ, సింహవాహన, పోతురాజు, బలిపీఠం, శిఖర ప్రతిష్ట మహెూత్సవాలు జరుగుచున్నాయన్నారు. మంగళవారం నుండి ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఈనెల 31 తో ముగుస్తాయని వారు తెలిపారు. ఇందు కోసం శైవాగమ రాజహంస, రత్న బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కాశీ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ కాళ్ళకూరి రవితేజ శర్మ బ్రహ్మత్వంలో ఇతర శైవాగమ పండితులచే ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాల కోసం విశిష్ట పూజాదికాలు జరిపిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 31న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అనంతరం అతి భారీ అన్న సమారాధనతో పాటుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు, అందరూ ఆహ్వానితులే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పెల్ల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వే బృందాన్ని తిప్పి పంపిన మారిక గిరిజనలు



మారిక జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.



**వేపాడ మే 28 (అఖండ భూమి న్యూస్):** అదాని హైడ్రోపవర్ ప్లాంట్ కు మారిక గిరిజనుల భూములను ఇచ్చేది లేదని హైడ్రో పవర్ ప్లాంట్ సర్వే చేసేందుకు బుధవారం వచ్చిన సర్వే బృందాన్ని మారిక గిరిజనులు అడ్డుకుని తిరిగి పంపారు.గత 35 రోజులుగా మారిక గిరిజనలు మా భూములను మా గ్రామాన్ని ఆదానికి అప్పగించొద్దని కలెక్టర్ దగ్గర నుంచి సచివాలయం వరకు వివిధ ఆందోళనలు విజ్ఞాపనలు చేస్తున్న బుధవారం ఉదయం మండల అధికారులు అధానీ మనసులను పోలీస్ సిబ్బంది సహకారంతో తీసుకొని మారికలో సమావేశం పెట్టి సామాజిక అధ్యయనం సర్వే చేసిన ప్రయత్నాన్ని గిరిజనులు గ్రామ పొలిమేరలో అడ్డుకున్నారు.అధికారులతో చేరుకున్న పోలీస్ సిబ్బందిని ఎంపీడీఓను,తహసీల్దారుతో పాటురెవెన్యూసిబ్బందిని,వారితోపాటు వస్తున్న అదానీ మనసులను,సామాజిక అధ్యయనం చేసేందుకు వచ్చిన (ఎస్.ఐ.ఏ) సిబ్బందిని సుమారు మూడు గంటలకు పైగా రోడ్డుపైనే అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మారిక యువకులు మాట్లాడుతూ మా గ్రామాన్ని, మా పొలాలను మా భూములను ఆదానీకి ఇచ్చే ప్రసక్తే లేదని ఎటువంటి సర్వేలు సమావేశాలు పెట్టొద్దని వచ్చిన అధికారులందరూ కొండదిగి వెళ్లి పోవాలని నినాదాలు చేశారు. మా గిరిజనుల మనోభావాలను అర్థం చేసుకోవాలని గిరిజనులందరూ అధికారులను ముక్తకంఠంతో కోరారు. గిరిజనలు కొండపైనే బతకగలమని ప్రకృతి వనరులే మాకు సంపదని ఈ ప్రకృతిని కొండను విడిచి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.సర్వే సిబ్బంది, అదానీ సిబ్బంది,ఎమ్మార్వో, ఎంపీడీఓలు మీకు తగు న్యాయం చేస్తామని చెప్పినా పులి మేకలకు న్యాయం చేస్తుందా అని గిరిజనులు ఎదురు తిరిగారు.చేసేదిలేక సర్వే బృందం అధికారులు వెనదిరిగారు.ఈ ఆందోళనలో మారిక పోరాట కమిటీ నాయకులు,గిరిజనలు జాలరి వీర్రాజు, గమ్మెలబాబురావు, అప్పలనాయుడు,సోమేశ్,శ్రీను, ఆసు,వెంకటరావు,గణేష్, దేవుడు, కిలో ఆనంద్,శోభన్ బాబు,బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సాయి కృష్ణ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ కేంద్రంలో విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి డి. రాజు ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల

1)శ్లోక బ్రాంచ్-2
2) రోజ్వుడ్ ఛాంపియన్
3)విఐపి యూనివర్సల్ స్కూల్
4) ప్రెసిడెన్సీయల్ స్కూల్
5)నారాయణ స్కూల్
6) ఆరంభ స్కూల్ 7)వివేకానంద బి టాపర్స్ స్కూల్ లకు

తేదీ: 22/ 5/ 2025,శుక్రవారం నాడు, ఇట్టి పాఠశాలలకు ఎటువంటి అనుమతులు లేవని కామారెడ్డి జిల్లా డీఈవో గారు అధికారికంగా పత్రికా ప్రకటన చేయడం జరిగిందన్నారు. అయినా ఈ పాఠశాలలు కామారెడ్డి జిల్లా డీఈఓ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, కరపత్రాల రూపంలో వాళ్ల పిఆర్ఓ లను ,కామారెడ్డి పట్టణంలో నీ కాలనీలలో తిప్పుతూ మా పాఠశాలలకు అన్ని అనుమతులు ఉన్నాయి, అని విద్యార్థిని ,విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అసత్య ప్రచారం చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఇలాంటి పాఠశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న" ప్రైవేటు విద్యా మాఫియా" పై పూర్తి ఆధారాలతో ఆయన కలిసి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు రాచపల్లి లో వమ్మి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ముద్రగడ గిరి యనమల కృష్ణుడు



**మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామానికి చెందిన వమ్మి వెంకటరమణ కుమార్తె వివాహానికి తుని నియోజకవర్గ వైసిపి నాయకులు యనమల కృష్ణుడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొని వధువును ఆశీర్వదించి దీవించారు గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యనుముల కృష్ణుడు ముద్రగడ గిరిబాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు

# మహానాడులో సీఎం చంద్రబాబును సత్కరించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

తిరుమల లడ్డులతో సత్కారం









**కడప మే 28 (అఖండ భూమి న్యూస్):** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు రెండవ రోజున, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జగ్గంపేట శాసనసభ్యులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించారు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన కళ్యాణం పెద్ద లడ్డులను సభా వేదికపై ఉన్న నాయకులకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాల్వ కప్పి, ప్రత్యేకంగా రెండు లడ్డులు అందజేయడం విశేషం. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శి పిఏ ప్రసాద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో ప్రసాద్ మాట్లాడుతూ "యుగపురుషుడు ఎన్టీఆర్ గారి పుట్టినరోజునే నా జన్మదినం కావడంతో గత 37 సంవత్సరాలుగా మహానాడులోనే జన్మదినాన్ని జరుపుకుంటున్నాను," అని ప్రసాద్ తెలియజేయడంతో, శభాష్ అన్న ముఖ్యమంత్రి మీడియా సోదరులకు కూడా తిరుమల లడ్డు ప్రసాదాలు అందించారు.

# ఇచ్ఛాపురంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- ఎన్టీఆర్ కు ఘన నివాళులు








**ఇచ్ఛాపురం మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఇచ్ఛాపురం మున్సిపల్, మండల టిడిపి నేతలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువ నేతలు కాళ్ల జయదేవ్ యాదవ్, సంతోష్ కుమార్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల లోపే అధికారంలోకి వచ్చి ప్రసారంజికమైన పాలనను ప్రజలకు అందించారని, ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ మండలానికి చెందిన ముఖ్య నాయకులు కాళ్ల ధర్మారావు, దక్కత శ్రీనివాస్ రెడ్డి, నందిక జానీ, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీ రావు, కౌన్సిలర్ పత్రి తవిటయ్య, సాడి సహదేవరెడ్డి, బత్తిన కృష్ణయ్య, కాళ్ల గోపి, జన్నెల సంతోష్, బాబ్జి, దక్కత కామేష్ తో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ కు నివాళులు



**ఇచ్ఛాపురం మే 28 (అఖండ భూమి న్యూస్):** పలు ప్రభుత్వ కార్యాలయాల్లో టిడిపి వ్యవస్థాపకులు ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో తహసిల్దార్ వెంకటరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ రమేష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఉద్యోగులు , పలువురు టిడిపి నేతలు హాజరయ్యారు.

# కడప గడ్డపై ఎమ్మెల్యే బండారు సైన్యం

**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** కడప గడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సైన్యం.టిడిపి పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మహానాడు ప్రాంగణంలో స్వాగతం పలికారని,నాయకులు, కార్యకర్తల వివరాలను రిజిస్టర్లో ఆయన నమోదు చేయించారని ఆలమూరు మండల టిడిపి నాయకులు అఖండ భూమి రిపోర్టర్ తో ఫోన్లో తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కడప, పరిసరప్రాంతాలు పసుపుమయంగా మారాయని,ఏర్పాట్లు అద్భుతం,మహాదానందంగా ఉన్నాయని వారు అన్నారు.ముఖ్యంగా మహానాడుకు వచ్చే వారికి ఏర్పాటు చేసిన విందులో రుచికరమైన ఆంధ్ర, ఉత్తరాంధ్ర, తెలంగాణా వంటకాలు వడ్డించారని వారు తెలిపారు.టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా కడపలో జరుగుచున్న మహానాడు కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలైన ప్రజా




నాయకుడు ఎన్టీ రామారావు అని, తెలుగుజాతి చరిత్ర ఉన్నంతవరకు అన్న ఎన్టీఆర్ ని ఎవ్వరు మరవలేరని, తెలుగు రాజకీయాల్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులు నేటి తరానికి ఆదర్శంగా నిలిచాయని వారు అన్నారు.ఆలమూరు మండలం నుండి మహానాడు కార్యక్రమానికి వెళ్ళిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు,టిడిపి నాయకులు



వంటిపల్లి సతీష్,వక్కపట్ల లక్ష్మణరావు,ఈదల రాంబాబు,కేతా రాంబాబు,బొబ్బా రాంబాబు,వైట్ల అవినాష్ చౌదరి,గానుగుల చిన్న,ఇళ్ళ ఆంజనేయులు,ఆకుల సత్తియ్య,కాలా సాయిబాబు,కాలా ప్రసాద్,కాలా జయరాజ్ తదితరులు ఉన్నారు.

# హైడ్రా పవర్ ప్రాజెక్టు భూ సేకరణకు (ఎస్ఐఎ) అధికారులు పర్యవేక్షణ




రైసెస్ (ఎస్.ఐ.ఏ) సామాజిక నిపుణుడు పి. దేవరాజు.

**వేపాడ మే 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖర మారిక గ్రామంలో రైవాడ ఓపెన్ లూప్ పంపేడ్ స్టోరేజ్ హైడ్రా పవర్ ప్రాజెక్ట్ భూ సేకరణకు సామాజిక ప్రభావ అంచనా నివేదిక(సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్) అధికారుల సిబ్బంది బుధవారం పర్యవేక్షణ చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైడ్రో విద్యుత్ ఉత్పాదన అభివృద్ధిలో భాగంగా రైవాడ ఓపెన్ లూప్ పంపేడ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ను కట్టుటకు శ్రీకారం చుట్టారని.ఈ పథకం కొరకు మారిక గ్రామం ఎంపిక చేయడం జరిగిందన్నారు.అందుకు గాను 213.80 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండడంతో 151.6 ఎకరాలు పట్టా భూమి,62.2 ఎకరాలు ప్రభుత్వ భూమి భూసేకరణ ద్వారా సేకరించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.నూతన భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణకు ముందుగా సామాజిక ప్రభావ అంచనా నివేదికను (సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్)తయారు చేయాలని,ఈ నివేదికను తయారు చేయుటకు భూ సేకరణ మరియు ఆర్ అండ్ ఆర్ కమీషనర్ జిల్లా కలెక్టర్ రైసెస్ అనే బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. ఈ మేరకు బుధవారం భూ సేకరణకు కావాల్సిన భూములను పర్యవేక్షించుటకు రైతులను యొక్క సామాజిక,ఆర్థిక, సాంఘిక స్థితి గతులను తెలుసుకొని సర్వే చేసి వారి వివరాలను నమోదు చేసుకోవడం కోసం కొండపైకి దాదాపు 8కిలోమీటర్ల మేర కాలినడకన మారిక గ్రామంలో ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సామాజిక ప్రభావ అంచనా నివేదిక కార్యక్రమంలో రీసెస్ (ఎస్.ఐ.ఏ) సామాజిక నిపుణుడు పి.దేవరాజు మాట్లాడుతూ రైతులకు, నిర్వాసితులకు నూతన భూ సేకరణ చట్టం 2013గురించి క్లుప్తంగా వివరించేందుకు, నిర్వాసితులు సామాజిక,ఆర్థిక, సాంఘిక సర్వేకు సహకరించాలని తెలపడం జరిగింది. అలాగే 2013 చట్టం ప్రకారం, ప్రస్తుత భూ సేకరణ జరుగుతుందనీ అలాగే రైతులు, నిర్వాసితుల యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలను తెలుసుకోవడానికి ప్రయత్నించగా రైతులు,గ్రామ పెద్దలు, నిర్వాసితులు (ఎస్ ఐ ఏ)బృందాన్ని సభ్యులను, రెవెన్యూ అధికారులను గిరిజనులు అడ్డుకుని అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ తమకు వద్దని,తమ భూములను ప్రభుత్వంకు ఇవ్వమని మేము కొండపైన తప్ప వేరే చోటజీవించలేమనితెలిపారు.అలాగే నిర్వాసితులైన గిరిజనలును,అదా అని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పైన తమ అభిప్రాయాలు,సలహాలు, సూచనలు ప్రజాభిప్రాయ సేకరణలో తెలపాలని మీ యొక్క అభిప్రాయాలు, సలహాలు రికార్డు చేసి రిపోర్ట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తామని తెలపగా రెండు రోజుల్లో మా గిరిజనల అభిప్రాయాలను ఆలోచించి చెబుతామని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి రైసెస్ (ఎస్ ఐ ఏ)సామాజిక నిపుణులు పి. దేవరాజు,సభ్యులు శ్రీనివాస్, రామ్మోహన్,అదానీ ప్రాజెక్ట్ మేనేజర్ నారాయణ స్వామి,ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ,తహసిల్దార్ జె.రాములమ్మ,డిప్యూటీ తహ సిల్దార్ కే.సన్యాసినాయుడు, ఆర్ ఐ రామలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది.వల్లంపూడి ఎస్సై ఎస్. సుదర్శన్ పోలీస్ సిబ్బంది,భూ నిర్వాసితులు, మారిక గిరిజనులు పాల్గొన్నారు.

# భారీగా మహానాడుకు తరలి వెళ్ళిన తెలుగు తమ్ములు

పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున రావు

**యర్రగొండపాలెం మే 28 (అఖండ భూమి న్యూస్):** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో రెండో రోజు అయిన గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వివిధ వాహనాల్లో కడపకు భారీగా తరలి వెళ్లారు. ముందుగా వారు యర్రగొండపాలెం పట్టణంలోని ఎన్టీఆర్ కాన్సి విగ్రహానికి శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను వేడుకగా నిర్వహించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున రావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని కొనియాడారు. తెలుగు వారి ఖ్యాతి నలుదిక్కుల వ్యాపించిందంటే దానికి ప్రధాన కారణంఎన్టీఆర్ అయిన ని కొనియాడారు. పార్టీ ఏర్పాటు చేసిన ఏడాదిలోపే అధికారాన్ని చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని అభివర్ణించారు. ఆయన సారాధ్యంలో వచ్చిన సంక్షేమ పథకాలు నేటికీ దేశంలోని పలు రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని



కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంతెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పేరుమాల్ల మల్లికార్జున,ర్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్, నాయకులు వేగినాటి శ్రీను,గోళ్ళ సుబ్బారావు, చీదెళ్ళ నాగేశ్వరరావు, చీదెళ్ళ సుబ్రహ్మణ్యం, యక్కలి తిమ్మయ్య, ఇమ్మడిశెట్టి ప్రసాదు, పువ్వాడ శ్రీనివాస్,చీదెళ్ళ ఆంజనేయులు,చీదెళ్ళ సుబ్రహ్మణ, పరిమళ మోహన్, నటుకుల బాల వీరయ్య, పొట్టి సాయి,చీదెళ్ళ సుబ్బారావు, కంచర్ల వెంకటయ్య గౌడ్, పొదిలి రాములు, చేదురి కిషోర్, చేదురి లక్ష్మయ్య, మల్లిపెద్ది రామకృష్ణ, అడ్డాకుల విజయ్, కొల్ల ధనవంతు, నక్క వెంకట చెన్నయ్య, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు స్వచ్ఛందంగా మహానాడుకు భారీ సంఖ్యలో తరలివెళ్లాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి

మహానాడు బహిరంగసభ విజయవంతంపై రాజంపేట పార్టీ శ్రేణులతో ప్రత్తిపాటి సమీక్ష





**చిలకలూరిపేట మే 28 (అఖండ భూమి న్యూస్):** మహానాడు చివరిరోజున కడపలో జరిగే భారీ బహిరంగసభకు నియోజకవర్గంనుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లేలా రాజంపేట నాయకులు అన్నిచర్యలు తీసుకోవాలని వారికి సూచించడం జరిగింది. మంగళవారం మహానాడు ముగిసిన అనంతరం జన సమీకరణపై రాజంపేట టీడీపీ నాయకులతో చర్చించడం జరిగింది. నియోజకరవర్గ ఇన్ ఛార్జ్ జగన్మోహన్ రాజుతో కలిసి గ్రామ.. మండలస్థాయి నుంచి జరగాల్సిన జనమీకరణపై పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేయడం జరిగింది. ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్లేలా వారిని కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం చేయాలని చెప్పారు. సభకు వెళ్లినవారు క్షేమంగా తిరిగి గమ్యస్థానాలకు చేరేవరకు వారికి ఇబ్బందులు లేకుండా నాయకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. కూటమిప్రభుత్వ పాలనా విజయాలపై ప్రజల్లో విస్తృత చర్చజరగాలని, గత పాలకులు సాగించిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని చంద్రబాబు ఎలా ముందుకు తీసుకెళుతున్నారో ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని సూచించారు. ఆర్థిక సమస్యలు అధిగ మిస్తూనే ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఎంత కష్టపడుతుందో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతో ఉందని పార్టీ శ్రేణులకు వివరించడం జరిగింది."అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలోతెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మానం వెంకటేశ్వర్లు, షేక్ టీడీపీ కరీముల్లా, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు తదితరులున్నారు.

## అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ, ప్రసాదాల పంపిణీ

**యర్రగొండపాలెం మే 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బుధవారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి యర్రగొండపాలెం శాఖ ఆధ్వర్యంలో సామూహిక మజ్జిగ, ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వీధులలో వెళ్లే ప్రజలకు, ప్రయాణికులకు అందజేశారు. వీటిని యర్రగొండపాలెంకు చెందిన ప్రముఖులు కందూరి హనుమయ్య కుమారులు కనమర్లపూడి దుర్గ బ్రదర్స్, సూరే శ్రీనివాసరావు తమ స్వంత ఖర్చులతో నిర్వహించారు. భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వేసవిలో ప్రజలకు తాత్కాలిక ఉపశమనంగా మజ్జిగను పంపిణీ చేయడం ద్వారా సమాజ సేవకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యక్కలి భాగ్యరావు, రామచంద్రరావుతో పాటు అనిశెట్టి ఏడుకొండలు, నంద్యాల పార్థసారధి, సూరె వెంకటస్వామి, కనుమర్లపూడి దుర్గా, సూరె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



యర్రగొండపాలెం మే 28 (అఖండ భూమి న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు బుధవారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారక రామారావు ఒకటే రాజకీయ వేదిక మీద నిలబడి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు. ఆయన ప్రారంభించిన పథకాలు, పేదల కోసం పక్కా ఇల్లు, కిలో బియ్యాన్ని రెండు రూపాయలకు అందించటం, మద్యపాన నిషేధం వంటి చర్యలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాయి. ప్రజల సేవే ఆయన పాలనకు ప్రాతిపదిక అని ప్రశంసించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి ప్రదీప్ మాట్లాడుతూ యువత తారక రామారావుని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవ మార్గంలో అడుగులు వేయాలి. ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది. రాజకీయాలలో నైతికత, సేవా దృక్పథం ఎంత ముఖ్యమో ఆయన చూపించారు. ప్రతి యువత తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని, క్రమశిక్షణతో ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జి విజయ కుమారితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దాట్ల

**కాత్రేనికోన మే 28 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 31 న ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యారు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు ను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రెవెన్యూ, పోలీసులు,ఇతర శాఖల అధికారులు,టిడిపి నాయకులు తో కలిసి పరిశీలించారు. శనివారం పేదల సేవ, బంగారు కుటుంబం కార్యక్రమాలలో పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ఈసందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడనున్న చంద్రబాబు, గ్రామంలో ఫిక్షన్ దారులకు ఫింక్షన్ లు అందించనున్న చంద్రబాబు. గ్రామస్తులతో బహిరంగ సభ, నియోజకవర్గం కార్యకర్తలు తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి.ఈ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ ప్రాంతం, బహిరంగ సభ వద్ద చేయనున్న ఏర్పాట్లు పై అధికారులతో సమీక్ష. కార్యక్రమం విజయవంతం చేసి, నియోజకవర్గం ప్రదాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులకు, కార్యకర్తలు పిలుపు..




## ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలి... పిడి ఎస్ యు (ఎస్) - టి ఎస్ పి విద్యార్థి సంఘాలు బుధవారం డిమాండ్ చేశారు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి ఎస్ యు (ఎస్) తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టి.ఎస్.పి) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాన్సువాడ పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీకాంత్ లు మాట్లాడుతూ 2025-26 కు గాను విద్యాసంవత్సరం మొదలవబోతుందనీ అన్నారు. జూన్ 12 నుండి విద్యాసంస్థలు పునః ప్రారంభం కాబోతున్నాయని, ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే పేద, మధ్యతరగతి, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఫ్యాన్ లు, కంప్యూటర్ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 12 న విద్యాసంస్థలు ప్రారంభం నుండే ప్రభుత్వం విద్యార్థులకు వెనువెంటనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లు సకాలంలో పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు చేపట్టాలనీ అన్నారు అన్నారు.. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు ( ఎస్) నాయకులు రమేష్, ,సాయి,, లక్ష్మణ్, టి ఎస్ పి నాయకులు విట్టల్ ,అరవింద్ లు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్

జగ్గంపేటలో అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు







**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 28:** జగ్గంపేటలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. టిడిపి నాయకులు జీను మణిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాంద్రంగి రాంబాబు, ఆధ్వర్యంలో ముందుగా టిడిపి కార్యాలయంలోనూ పద్మనాభ నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద, జగ్గంపేట సెంటర్లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో వారి భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, గూడు గుడ్డా నీడ నినాదంతో పార్టీని స్థాపించిన అన్న ఎన్టీఆర్ దేశంలో దేశ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పారని ఆయన రాష్ట్రానికి సంక్షేమంటే ఏమిటో ప్రజలకు తెలియజేసి ఆయన అమలుపరిచిన సంక్షేమ పథకాలను ప్రజలు ఏనాటికి మర్చిపోరని , ఏ రంగంలోనైనా సరే రాణించే గొప్ప మేధాశక్తి ఎన్టీఆర్ కి ఒక్కరికే సాధ్యమని రాముడిగా కృష్ణుడిగా సినిమాల్లో రాణించడమే కాకుండా రాజకీయాల్లో ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారని ఆయన బాటలోనే జగ్గంపేట నియోజకవర్గంలోఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో నియోజవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, కంటే రామారావు, సాంబత్తుల చంద్రశేఖర్. కోడూరి రమేష్, దేగల సత్తిబాబు, పీలా మహేష్, కందుల వీరబాబు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## గొర్లి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్...

**శంఖవరం, మే 28 (అఖండ భూమి న్యూస్):** పారిశ్రామిక రంగంలోనూ, పత్రికా రంగంలోనూ తనదైన ముద్ర వేసిన గొర్లి నాగేశ్వరరావు తన వివాహ దినోత్సవాన్ని కుటుంబ సభ్యులు, సన్నిహితులు మరియు రాజకీయ ప్రముఖులతో కలిసి అద్భుతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ వ్యక్తిగతంగా హాజరై పుష్పగుచ్ఛం అందించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గొర్లి నాగేశ్వరరావు పారిశ్రామికవేత్తగా మాత్రమే కాకుండా, జనసేన పార్టీలో విశేష సేవలందిస్తున్న నాయకుడిగా కూడా గుర్తింపు పొందారు. డివిజనల్ రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఆయన చేసిన కృషి గణనీయమైనదిగా పేర్కొనాలి. పారిశ్రామిక అభివృద్ధితో పాటు ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి కూడా ఆయన నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. ఈ శుభదినాన్ని పురస్కరించుకుని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "గొర్లి నాగేశ్వరరావు సేవాతత్పరత, కృషి, సామాజిక స్పృహతో ప్రతీ పనిలో ముందుండే వ్యక్తి. వారి వివాహ దినోత్సవం సందర్భంగా వారికి దీర్ఘాయుష్షు, ఆనందం మరియు విజయాల జీవితాన్ని కోరుకుంటున్నాను," అన్నారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, పాత్రికేయులు, రాజకీయ నాయకులు కూడా నాగేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు ఎన్నిక

టీడీపీ రాష్ట్ర కార్యానర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ హర్షం వ్యక్తం చేశారు



**మే 28 (అఖండ భూమి న్యూస్):** ఆదోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక అయినా సందర్భంగా ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె అదికృష్ణమ్మ హార్షం వ్యక్తం చేశారు . 30 ఏళ్ల నుంచి టీడీపీ కుటుంబ సభ్యులకు అండగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నారాన్ని ఆమె అన్నారు 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక టీడీపీ శ్రేణులలో హార్షం వేక్తం చేశారు ఈ కరికృమములో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు టీడీపీ రాష్ట్ర బీసీసెల్ మాజీ ప్రధానకార్యదర్శి వడ్డేమన్ గోపాల్ గణేకల్ యల్లప్ప బంగారుబాబు బాబురావు చిరంజీవి భారత్ వీరేష్ టీడీపీ నాయకులు హార్షం వక్తం చేశారు

అఖండ భూమి

గురువారం 29-05-2025

# బెల్లంపల్లి టీడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు







**బెల్లంపల్లి మే 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ...టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి రికార్డు సృష్టించడమే కాకుండా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి రాజకీయ అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన పార్టీ ఆవిర్భావం కంటే ముందు చేసిన వాగ్దానాలను గెలిచిన తర్వాత రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం,పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు మండల వ్యవస్థ పునరుద్ధరణ జనతా వస్త్రాలు నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సింగరేణిలో 1985 లో పరుగు పందెం ద్వారా నిరుద్యోగ యువకులకు పరుగుపందెం ద్వారా సుమారుగా 35 నుంచి 40,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఒక్క నయాపైసా తీసుకోకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు. సింగరేణి నీఫర్ లోకి పోకుండా కాపాడి కార్మికులకు 10 శాతం లాభాల వాటా కూడా ఇచ్చినటువంటి ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది అన్నారు. ఇప్పటికీ సింగరేణిలో కార్మికులు 32 శాతం లాభాల వాటా తీసుకుంటున్నారన్నారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు మహిళాలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు బడుగు బలహీన వర్గాలకు సొంత ఇంటి పథకం అమలు చేసి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినటువంటి మహానుభావులు ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య సింగరేణి లో ప్రైవేటీకరణ రద్దు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం రద్దు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి గెలిచిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు కొత్త బొగ్గు గనులను తెరిచి బొగ్గువేలపు పాటలు పాల్గొనకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులను ఏర్పాటు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించాలి,ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి నిజాయితీని నిరూపించుకోవాలని తెలుగుదేశం పార్టీ టిఎన్టిసి నాయకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వారు మాట్లాడరు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు టి.మణి రామ్ సింగ్ ఉపాధ్యక్షులు,బొల్లు మల్లయ్య,సిహెచ్ రమేష్,తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఆర్ గంగాధర్ గౌడ్,జిల్లా నాయకులు ఓ జీవరత్నం,ఎస్.కె అస్గర్ బాషా,ఎండి. యాసీన్,ఎం.రాజయ్య,పుల్లూరి భూషణ్, బి సత్యనారాయణ,మాదాసి గోపాల్,పి. రాములు,తివారి,గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

# అధికారుల తప్పిదం వల్ల స్థిరాస్తిని కోల్పోయిన అభాగ్యురాలు

ఆస్తిని కోల్పోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (అఖండ భూమి న్యూస్):** గ్రామపంచాయతీ సబ్ రిజిస్టర్ కార్యాలయాల అధికారుల తప్పిదాల కారణంగా అసెస్మెంట్ నంబర్ ఆధారంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసి నా స్థలం కబ్జాక్ గురైఒక అమాయకురాలైన మహిళ స్థిరాస్తి ఆమెకు దక్కకుండా పోయింది కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామానికి చెందిన పన్యాల ఎల్లారెడ్డిని సుమారు 1960 లో వివాహం చేసుకొని కాపురం చేస్తున్న పన్యాల రమాదేవి భర్త చనిపోవడం, పిల్లలు లేక పోవడంతో తను తన తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. పన్యాల ఎల్లారెడ్డి తమ్ముడైన పన్యాల ప్రతాపరెడ్డి తన అన్నకు సంబంధించిన భూముల విషయంలో తనకు కలిసి వచ్చిన ప్రతి చోట అన్న ఆస్తిని తులము-ఫలము ఇచ్చి సొంతం చేసుకున్నాడు. అలాగే దోమకొండ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నందు గల చౌరస్తాలో గతంలో కెనరా బ్యాంకు గల బిల్డింగు దాని పక్కన గల స్థలాన్ని కాజేయాలని నెపంతో కొంత డబ్బు అప్పగించి 8-37 గల బిల్డింగ్ లో పన్యాల ఎల్లారెడ్డి సగభాగము తన భార్య పన్యాల రమాదేవి పేరున మరగా పన్యాల ప్రతాపరెడ్డి తన కుమారుని పేరు మీద రిజిస్టర్ చేశాడు. దాని కోసమే గ్రామపంచాయతీలో రమాదేవి పేరు మీద గల 8-37 గల ఆర్ సి సి భవనానికి సంబంధించి (ఓనర్ షిప్) యాజమాన్యం అక్కు పత్రాన్ని పొందారు. దీంతో దోమకొండ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో 125.7 చదరపు గజాల విస్తీర్ణం 8-37 గల భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. నాకు తెలియకుండానే దాంతోపాటే ఈ భవనాన్ని ఆనుకొని ఉన్న కాళీ స్థలాన్ని కూడా 8-37 అనే నెంబర్ తోనే నాకు తెలియకుండానే రిజిస్ట్రేషన్ చేశారు. కానీ దీనికి సంబంధించి యాజమాన్య హక్కు పత్రం గ్రామపంచాయతీ నుండి నేను పొందలేదు. కారణమేంటంటే ఇల్లు మాత్రమే అమ్ముతున్నాము అని చెప్పి ఇల్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించారు. కానీ ఇంటికి సంబంధించిన యాజమాన్య ధ్రువపత్రాన్ని పెట్టి ఖాళీ స్థలము 151 గజాలను రమాదేవి అమ్ముతున్నట్లుగా రవీందర్ రెడ్డి పేరు పై తప్పుడు రిజిస్టర్ చేయించారు అని ఆవేధన చెందారు. ఇల్లు అమ్మిన కదా అని అమాయకంగా ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకాలు పెట్టిన రమాదేవి తన యాజమాన్యపు హక్కును కోల్పోయినట్టు గ్రహించలేదు. రాను రాను తన స్థలము ఉంది కదా అనుకుంటు స్థలం దగ్గరకు వచ్చినప్పుడు ఈ స్థలం ఎప్పుడో రవీందర్ రెడ్డికి రిజిస్ట్రేషన్ అయింది అని చెప్పడంతో ఏమి చేయాలో తెలియక అయోమయ స్థితిలో పడిపోయినట్లు ఆమె మీడియాకు తెలిపింది. ఇప్పుడు ఆ స్థలం పన్యాల రవీందర్ రెడ్డి పేరుపై సేల్ డిడి గా మారింది. కానీ పన్యాల రమాదేవి ఆ స్థలానికి సంబంధించి నేను అమ్మ లేదు ఆర్ సి సి బిల్డింగ్ మాత్రమే నా వంతు వాటాను అమ్మానని గగ్గోలు పెడుతున్న ఏ అధికారి స్పందించడం లేదు. ఈమధ్య పన్యాల రవీందర్ రెడ్డి తండ్రి పన్యాల ప్రతాపరెడ్డి ఈ స్థలం పై గృహ నిర్మాణ అనుమతి కోసం గ్రామపంచాయతీని ఆశ్రయించగా గ్రామపంచాయతీ వారు అనుమతించారు. కానీ ఈ అనుమతిపై పక్క స్థలంగా ఉన్న తీగల తిరుమల్ గౌడ్ ఫిర్యాదు చేయగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. అవేంటంటే పన్యాల రమాదేవి ఇల్లు మాత్రమే అమ్మిందని దాని పక్కన ఉన్న స్థలం అమ్మలేనని తను ఆధారాలు బయట పెట్టాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరకస్తు చేస్తూ పంచాయతీ సెక్రెటరీని కోరినట్లు చెబుతోంది. ఖాళీ స్థలంపై నేను ఎలాంటి ధ్రువీకరణ పత్రం గ్రామపంచాయతీలో తీసుకోలేదని ఆర్ సి సి భవనానికి సంబంధించి మాత్రమే గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవపత్రం తీసుకున్నానని ఆర్ సి సి బిల్డింగ్ మాత్రమే పన్యాల రవీందర్ రెడ్డి కి అమ్మానని ఎంత మొత్తుకున్నా ఎవరూ వినిపించుకోవడం లేదు. సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామపంచాయతీ ఇచ్చిన సమాచారం మేరకు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కోర్టులో కేసు వేయమని ఉచిత సలహా ఇచ్చారు. కానీ డాక్యుమెంట్ పరిశీలించడానికి ఏ అధికారి సుముఖత చూపడం లేదు. అంటే ఆర్థికంగా సామాజికంగా బలహీనంగా ఉంటే అధికారులు కనీసం దస్తావేజులు కూడా పరిశీలించే సమయాన్ని ఇవ్వరని బాదేసింది. బడా బాబుల కే డాక్యుమెంట్స్ ఎలా ఉన్నా పనులు చేస్తున్నారని అధికారుల తీరుపై అసహ్యం వేస్తుంది. ఎదుటి వారు బలంగా ఉండడంతో అభాగ్యురాలైన తన స్థలం విషయంలో ఎవరు పట్టించుకోవట్లేదని మీడియా ముందు గోస వెళ్లబోసుకుంది రమాదేవి. ఈ స్థల నిర్మాణ అనుమతి పై తీగల తిరుమల గౌడ్ తన స్థలం విషయంలో అప్పటికే ఫిర్యాదు చేస్తూ ఉండగా ఈ విషయం బయటకు రావడంతో రమాదేవి రంగంలోకి దిగి ఈ విషయమై కేసు నమోదు చేసి నా స్థలాన్ని నాకు ఇప్పించాలని, గ్రామ పంచాయతీ సెక్రెటరీకి, పోలీసు వారికి ఫిర్యాదు చేశానని ఆమె మీడియా ముఖంగా తెలిపింది. దస్తావేజు నంబర్ 1895/2014 ఈ రిజిస్ట్రేషన్ విషయంలో సబ్ రిజిస్టార్ ఓనర్ షిప్ సర్టిఫికెట్ ను క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే, డాక్యుమెంటు లో షెడ్యూల్ ప్రాపర్టీ పరిశీలించినట్లయితే ఈ రిజిస్టర్


ఇట్లు
పన్యాల రమాదేవి భర్త ఎల్లారెడ్డి,
దోమకొండ గ్రామం,
సెల్: 7032037825.

దస్తావేజు రూపు దాల్చుకునేది కాదు. అధికారుల నిర్లక్ష్యానికి తను బలైతున్నానని, లక్షల రూపాయల ఆస్తిని కోల్పోవడానికి ప్రధానంగా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆమె కన్నీరు మున్నీరై ఆవేదనతో తెలియజేశారు. డబ్బులకు కక్కుర్తి పడి అమాయకుల ను అభాగ్యులుగా, నిరాశ్రయులుగా మార్చే ఈ అధికారుల తీరు పై ఇన్నత అధికారులు చర్యలు తెసుకోవాలని, తమకు న్యాయం జరగాలని కోరుతున్నానని తెలిపారు. దస్తావేజు నంబర్ 1818/2014 గల దానితో 125.7 చదరపు గజాల విస్తీర్ణం 8-37 గల భవనాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. గ్రామ పంచాయితీలో 1749 అసెస్మెంట్ నెంబర్ కేటాయించారు. మరి దస్తావేజు నంబర్ 1895/2014 ఈ రిజిస్ట్రేషన్ చేసిన ఆ స్థలానికి ఏ నెంబర్ కేటాయించారు. గ్రామంలో అందరి నోట ఈ రిజిస్ట్రేషన్ పై స్థలం గురించి చర్చించుకుంటున్నారు అధికారులు వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పై విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేసి గ్రామపంచాయతీ రావలసిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## అధికారులు ప్రభుత్వ టార్గెట్లను పూర్తి చేయాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** అధికారులు ప్రభుత్వం టార్గెట్ లక్ష్యాలను పూర్తిచేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారుల, ఏటీఎంలు, ఏపీవోలు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,, మన మహోత్సవం, ఉపాధి హామీ, నీటి సంరక్షణ పనులపై పలు అంశాలపై అధికారులతో సమీక్షించారు. రాజీవ్ యో వికాసంలో 50,000 రూపాయలు, ఒక లక్ష రుణాలు ఎంపిక గురువారం లోపు పూర్తి చేయాలని అన్నారు. వర్షాకాలం సమీపించినందున వనమహోత్సవం కి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. నేడు గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గారు మరియు జిల్లాస్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, %ఝాపీం, ూూాం% లతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ నీటి సంరక్షణ పనుల అంశాలపై సమీక్షించడం జరిగింది. రాజీవ్ వికాసం లో 50,000 అదేవిధంగా ఒక లక్ష రుణాలు ఎంపిక రేపటి లోపు పూర్తిచేయాలని మరియు నీటి సంరక్షణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించడం జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కామారెడ్డి.

## ఎమ్మెల్యే సహకారంతో భూలక్ష్మి మహాలక్ష్మి ఆలయం అభివృద్ధి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ. మండల కేంద్రంలోని సమాధి గడ్డ కాలనీలో భూ లక్ష్మి, మహాలక్ష్మి ఆలయం రేకుల షెడ్డు నిర్మాణం పనులను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, నాయకులు, వివిధ కుల సంఘం సభ్యులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సమాధి గడ్డ కాలనీలో భూలక్ష్మి, మహాలక్ష్మి ఆలయం రేకుల షెడ్డు నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు అందజేస్తానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆలయం అభివృద్ధి కోసం నిధులు అందజేయడంతో పనులు ప్రారంభించామని తెలిపారు. ఆలయం అభివృద్ధికి సహకరించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కి ఆయా కుల సంఘ నాయకులు సభ్యులు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘం నాయకులు పున్న లక్ష్మణ్, పున్న రాములు, భూపాల్ లక్ష్మణ్, పెద్దిరెడ్డి నారాయణ, రవీందర్ రెడ్డి, కొండ అంజయ్య, కొండ శ్రీనివాస్, కొండ లక్ష్మీనారాయణ,తిప్పాపురం రవి, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్

దివంగత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ మే 28 (అఖండ భూమి న్యూస్):** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని దోమకొండ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు కు దక్కిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. అలాంటి మహానాయకుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది రోగులు ఉన్నారు.

## విషాదం జరిగిన గోదావరి ప్రాంతాన్ని పరిశీలించిన బీజేపీ నేతలు



**కాట్రేనికోన మే 28 (అఖండ భూమి న్యూస్):** ముమ్మిడివరం మండలం కమినిలంక గోదావరి లో 8 మంది యువకులు సోమవారం స్నానానికి దిగి గల్లంతైన ప్రాంతాన్ని మంగళవారం బీజేపీ ముమ్మిడివరం అసెంబ్లీ కన్వీనర్ గోలకోటి వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు మృతి దేహాల వెలికితీతకు విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సంఘటన జరగడం చాలా విషాదకరం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, సీనియర్ నాయకులు మట్టా సూరిబాబు, బొంతు కనకారావు, మేళం మురళి, శీలం కృష్ణ, యనమదల వెంకటరమణ పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్

పుల్లలచెరువు అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు





**పుల్లలచెరువు మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామం లో బస్టాండ్ సెంటర్ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిషన్ బాబు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కొలుకులూరి కుమార్. మేడికొండ అనిల్ కుమార్. మేడికొండ రాధ. ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహం పుల్లలచెరువు. సెంటర్లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో వారి భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, గూడు గుడ్డా నీడ నినాదంతో పార్టీని స్థాపించిన అన్న ఎన్టీఆర్ దేశంలో దేశ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పారని ఆయన రాష్ట్రానికి సంక్షేమంటే ఏమిటో ప్రజలకు తెలియజేసి ఆయన అమలుపరిచిన సంక్షేమ పథకాలను ప్రజలు ఏనాటికి మర్చిపోరని , ఏ రంగంలోనైనా సరే రాణించే గొప్ప మేధాశక్తి ఎన్టీఆర్ కి ఒక్కరికే సాధ్యమని రాముడిగా కృష్ణుడిగా సినిమాల్లో రాణించడమే కాకుండా రాజకీయాల్లో ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారని ఆయన బాటలోనే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో నియోజవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## వేగవంతంగా జరుగుతున్న ఇంద్రమ్మ ఇంటి నిర్మాణ పనులు



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 28 (అఖండ భూమి న్యూస్): బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ పరిధిలో ఐదో వార్డులో ఇంద్రమ్మ ఇల్లు లబ్ది దారులకు కర్నె లక్ష్మి ప్రొసీడింగ్ కాపీ అందించి మొగ్గు పోయడం జరిగింది లబ్ధిదారులు మాట్లాడుతూ మేము ఎన్నో సంవత్సరాల నుంచి ఇందిరమ్మ ఇండ్లకు కలలు కన్నాము మా కల ఇప్పుడు నెరవేరింది ఈ అవకాశం మా కుటుంబానికి సంతోషం కలిగించింది మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొన్నారు మాకు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ ఇంచార్జ్ మాధవి మేడం పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,యువజన జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, సుంకరి సురేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నల్లూరి శ్రీను,గంగమ్ నరేష్,లింబాద్రి,గంగాధర్, మున్సిపల్ అధికారులు వాడ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వాహనాలు తనిఖీ చేస్తున్న వేల్పూర్ ఎస్ఐ





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 28 (అఖండ భూమి న్యూస్):** వేల్పూర్ మండల కేంద్రంలోని పోలీసుల వాహనాల తానికి భారత్ పెట్రోలియం బంక్ సమీపంలో వాహనాల తనకి వేల్పూర్ మండల కేంద్రంలోని బ్రిడ్జిపై పోలీసులు వాహనాల త నికి చేయడం జరిగినది. డ్రింక్ అండ్ డ్రైవ్. హెల్మెట్. డ్రైవింగ్ లైసెన్స్. బండి కాగితాలు. ఇన్సూరెన్స్. లేని వాహనాలకు జరిమానా విధించారు ఎస్సై సంజీవ్. మాట్లాడుతూ వాహనదారులు వాహనం తీసుకు వెళ్ళేటప్పుడు బండి కాయితాలు మరియు హెల్మెట్ కచ్చితంగా ఉంచుకోవాలని తెలిపారు ఏదైనా ప్రమాదం జరుగుతే హెల్మెట్ వలన హాని కలగదు అని వాహనదారులకు సూచన ఇచ్చారు తన్ కిలో ఎస్ఐ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## మైనర్ బాలికపై అత్యాచారం






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మే 28 (అఖండ భూమి న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ పరిధిలో మైనర్ బాలికపై మానభంగం జరిగిందని బాధితురాలు పోలీసు వాళ్లకు ఫిర్యాదు చేయడం జరిగింది పోలీస్ అదుపులో నిందితుడు విచారిస్తున్న ఏసీపీ ఆర్మూర్ ఈ విషయం తెలుసుకున్న ఆర్మూర్ ఏసిపి ఈ కేసు తెలుసుకొని ఏసిపి భీంగల్ కి వచ్చి విచారణ చేపట్టారు ఫిర్యాదిరాలు ఫిర్యాదు ఏమనగా బాధితురాలు వయసు 15 సంవత్సరాలు 7వ తరగతి వరకు చదువుకొని ఇంటి దగ్గరనే జీవనోపాధి గురించి కాలీ సీసాలు, స్క్రాప్ ఏరుకుంటూ జీవిస్తున్నది. ఇదే ఖమ్మం లో బడా భీంగల్ గ్రామంలో బాధితురాలు నానమ్మ దగ్గరికి వెళ్ళగా అక్కడ బడా భీంగల్ గ్రామానికి చెందిన వ్యక్తి తో పరిచయం ఏర్పడింది బాధితురాలికి మాయ మాటలు చెప్పి బాధితురాలను బలవంతంగా మానభంగం చేశాడని బాధితురాలు భీంగల్ పోలీసు వాళ్లకు ఫిర్యాదు చేయడం జరిగింది ప్రస్తుతం బాధితురాలు గర్భవతి అయినది. అని డాక్టరు నిర్ధారించారు ఇట్టి విషయంలో పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసిన తర్వాత దర్యాప్తు నిమిత్తం %ూజూ% ఆర్మూర్ గారు మరియు భీంగల్ సీఐ మరియు వైద్య అధికారులు కి సంబంధించిన సిబ్బంది మరియు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఏసీబీ ఆర్మూర్ గారు విచారణ చేపట్టారు పూర్తి సమాచారం కేసు దర్యాప్తు అయినంక వెల్లడిస్తామని ఆర్మూర్ ఏసిపి గారు చెప్పడం జరిగింది తదుపరి సమాచారం రావాల్సింది ఉంది అప్పటివరకు వేచి చూడాల్సిందే

# ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు







**కర్నూల్ కార్పొరేషన్ మే 28 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి క్రీ.శే. నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు 2 రూపాయలకే బియ్యం, తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. చిన్న గ్రామంలో జన్మించి, దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్ళకుండా స్థానిక ఆంధ్ర ప్రాంతానికి తాగునీటి అందించేందుకు కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ, సినిమా రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారని, క్రమంతప్పకుండా సమయపాలన పాటించేవారని, నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారకరామారావు

రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి

కలెక్టరేట్ లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా













**నంద్యాల ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ గారు గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా మేజర్ చంద్రకాంత్, మిస్సమ్మ, గుండమ్మ కథ చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తు ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని...వాటిని యువత స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితాలకు అన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో జిల్లాలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు అవిరళ కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా అప్పట్లో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశ స్థూల దేశీయోత్పత్తి పెంచడానికి ఎంతో దోహద పడిందన్న విషయాలను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి వారల నుండి తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పటి నుండి ఎన్టీఆర్ గారి గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉదయాన్నే అధికారులకు ల్యాండ్ లైన్ ద్వారా ఫోన్ చేసి పలు అంశాలపై ఆరా తీసేవారని, ప్రతి వారం సంబంధిత మంత్రిని, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఇంటికి ఆహ్వానించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేవారని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఎన్టీఆర్ నాయకత్వాన్ని కొనసాగిస్తూ వారి సంతతి రాజకీయ, నటన పరంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. నందమూరి తారక రామారావు గారు పిల్లల నుండి పెద్దల వరకు ఆప్యాయంగా, ఆత్మీయతతో పలకరించేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారికి జయంతి వేడుకలకు విచ్చేసిన వారందరికీ కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సురవ శరణ్యత సంఘం అధ్యక్షుడు గెలివి సహదేవుడు, శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు నందమూరి తారకరామారావు గారి గురించి పలు అంశాలను ప్రస్తావించారు. అనంతరం బాల్ భవన్ విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలకు జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.

# రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలి







పొగాకు కంపెనీ లను ఆదేశించిన

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు టౌన్ మే 28 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి,వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు, రైతు పండించిన పొగాకు వర్షాల కారణంగా తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని కావున తక్షణమే పొగాకు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ పొగాకు కంపెనీల ప్రతినిధులకు తెలియజేశారు, SCAP (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని %టా× జశీఎజూఋఅం% ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని %ITC, GPI, VST, Alliance, PTP Ltd%,కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులు రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసిన తక్షణమే రైతు నుండి పొగాకును కంపెనీలకు తరలించుకోవాలని కంపెనీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, వివిధ పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ

జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




**కర్నూలు కలెక్టరేట్ మే 28 (అఖండ భూమి న్యూస్):** ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని మరియు రాజకీయ పార్టీల తరపున బిఎల్ఎ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్ గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదు కు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. బి ఎల్ ఓ ల ద్వారా 15 రోజులకు ఒకసారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం కూడా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్ ఓ లు ప్రతి కాలేజీకి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన యువత నుండి అప్లికేషన్లు తీసుకొని వారిని ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్ లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలాగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఒకవేళ ఆ విధంగా లేనిచో సంబంధిత ఫార్మ్ ద్వారా వారిని ఒకే పోలింగ్ స్టేషన్లో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు.హిజ్రాల కు ఓటు హక్కును కల్పించామని, మిగిలిన వారి చిరునామాలు అన్నీ సేకరించుకొని ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమం లో పాల్గొని ఓటరుగా నమోదు చేసుకునే విషయాన్ని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, అలాగే రాజకీయ పార్టీలు కూడా ప్రచారం చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మాలిక్ బాషా, భారతీయ జనతా పార్టీ తరపున సాయి ప్రదీప్, బహుజన్ సమాజ్వాది పార్టీ తరపున అరుణ్ కుమార్, జనసేన పార్టీ తరపున మంజునాథ్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున రామకృష్ణ పాల్గొన్నారు.

# విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్







జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచానికి చాటిన సుప్రసిద్ధ నటులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1923 సంవత్సరం మే 28 వ తేదీన నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించడం జరిగిందన్నారు.. గుడివాడ ఆర్డీఓ గా తాను పని చేసిన సమయంలో నిమ్మకూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు.. నిమ్మకూరులో సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ రంగంలో మహానటుడిగా ఎదిగారన్నారు.. విద్యార్థి దశలో, రాజకీయ రంగంలో ఎన్టీఆర్ గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.. ప్రతిభ ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పేందుకు ఎన్టీఆర్ గారి జీవితం మంచి ఉదాహరణ అన్నారు.. రాజకీయ ప్రవేశం చేసిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు..అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు..రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు.. క్రమ శిక్షణ, పట్టుదల తో ఆయన జీవితంలో అనేక విజయాలు సాధించారన్నారు. రాజకీయ జీవితంలో విజయం సాధించి దాదాపు 7 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు.. 72 సంవత్సరాల జీవిత కాలంలో ప్రభుత్వం నుండి పద్మశ్రీ ,ఫిలింఫేర్ అవార్డులు చాలా తీసుకున్నారన్నారు సినిమా రంగంలో ఆయన చేసిన సినిమాలు, నటించిన పాత్రల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు.. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలు ఒక సందేశాన్ని ఇస్తాయన్నారు.. సర్దార్ పాపారాయుడు, బొబ్బిలి పులి లాంటి సినిమాలు దేశభక్తి ని రగిలిస్తాయన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లాంటి పాత్రల్లో ఆయనను చూసినప్పుడు దేవుడంటే ఇలాగే ఉంటాడని అనిపిస్తుందన్నారు.. దర్శకత్వం, నిర్మాతగా చేస్తూ, నటుడిగా మూడు, ఐదు పాత్రలు చేయగలుగుతున్నారంటే ఆయనలో ఉన్న ప్రతిభ, వృత్తి పట్ల ఉన్న మక్కువను తెలుసుకోవచ్చునని కలెక్టర్ ఎన్టీఆర్ గురించి కొనియాడారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సామాన్య కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పేద ప్రజల కోసం 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జాయింట్ కలెక్టర్ ప్రశంసించారు. కళాకారుడు మద్దయ్య ఎన్టీఆర్ సినిమాల్లో ని పాటలను పాడి అందరినీ ఉల్లాస పరిచారు....సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అంతకముందు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా అధికారులు, నగర కార్పొరేటర్ పరమేష్, పొదుపు గ్రూపుల మహిళలు, స్వచ్ఛంద సంస్థల తదితరులు పాల్గొన్నారు.

# డిప్రెషన్‌తో బాధపడుతున్నవారు ఈ చిట్కాలను పాటిస్తే ఎంతో మేలు కలుగుతుంది..!



ఒత్తిడి, ఆందోళన అనేవి నేటి తరం యువతలో సహజం అయిపోయాయి. చాలా మంది ఉద్యోగులు కూడా వీటి బారిన పడుతున్నారు. పని ఒత్తిడితోపాటు ఆర్థిక, కుటుంబ సమస్యలు అధికంగా ఉంటున్నాయి. ఇంకా ఒత్తిడి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. దీర్ఘకాలంలో ఒత్తిడి తీవ్రమైన మానసిక సమస్యగా మారుతుంది. ఇది డిప్రెషన్ కు దారి తీస్తుంది. డిప్రెషన్‌లో ఉన్నవారిని అంత సులభంగా గుర్తించలేరు. అయితే డిప్రెషన్‌లో ఉన్నవారిని సరైన సమయంలో గుర్తిస్తే వారు ఆత్మహత్య వంటి విపరీత ఆలోచన చేయకుండా కాపాడవచ్చు. డిప్రెషన్‌లో ఉన్నవారికి కచ్చితంగా మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్సను అందించాలి. దీంతోపాటు ఆహారంలోనూ మార్పులు చేయాలి. ఇలా చేస్తే త్వరగా కోలుకుని మామూలు మనుషులు అవుతారు.

**ఆహారం ముఖ్యం..**

డిప్రెషన్‌లో ఉన్నవారు కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాలి. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్, డ్యాన్స్, యోగా వంటివి చేస్తుండాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రోజూ కచ్చితంగా 7 నుంచి 8 గంటల పాటు నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. ఇది మెదడుపై పాజిటివ్ ఎఫెక్ట్‌ను కలిగిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడేలా చేస్తుంది. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచడంతోపాటు మానసిక సమస్యలు తగ్గేలా చేస్తాయి. రాత్రి పూట నిద్ర చక్కగా పట్టేలా చేస్తాయి. సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు కలిగిన తృణ ధాన్యాల లేదా చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడతారు.

**ప్రోటీన్లు కావాలి..**

తాజా పండ్లు, ఆకు కూరలు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకుంటే మెదడుపై పాజిటివ్ ప్రభావాన్ని చూపి డిప్రెషన్ నుంచి బయట పడేలా చేస్తాయి. అమైనో యాసిడ్లు ఉండే పప్పు దినుసులు, మాంసం వంటి ఆహారాలను తినడం వల్ల కూడా గణనీయమైన మార్పు కనిపిస్తుంది. రోజువారి ఆహారంలో పెరుగును తీసుకోవాలి. ట్రాన్స్ ఫ్యాట్స్, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్, తీపి పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్‌ను తినడం మానేయాలి. నీళ్లను తగిన మోతాదులో రోజూ తాగాలి. ఈ సూచనలు పాటిస్తే డిప్రెషన్ నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే కొన్ని ఇంటి చిట్కాలను కూడా పాటించాల్సి ఉంటుంది.

**ఈ చిట్కాలు పనిచేస్తాయి..**

రాత్రి పూట పాలలో కాస్త అశ్వగంధ పొడిని కలిపి తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. రిలాక్స్ అవుతారు. నిద్ర పట్టడమే కాదు, డిప్రెషన్ నుంచి కూడా బయట పడతారు. అలాగే పాలలో కుంకుమ పువ్వును కలిపి తాగుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. కుంకుమ పువ్వులో యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడేస్తాయి. మానసిక ప్రశాంతతను అందించి డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. అలాగే అరటి పండును ఆహారంలో బాగం చేసుకుంటున్నా కూడా డిప్రెషన్ నుంచి బయట పడతారు. ఈ పండ్లను తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది హ్యాపీ హార్మోన్. కనుక డిప్రెషన్ నుంచి బయట పడేలా చేస్తుంది. ఇలా కొన్ని రకాల సూచనలు, చిట్కాలను పాటిస్తే డిప్రెషన్‌ను తగ్గించుకోవడం పెద్ద కష్టం ఏమీ కాదు.

# మెగా ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయ్యే న్యూస్..?



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్ లో వస్తున్న సినిమా విశ్వంభర ఈ సినిమాను యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్ లో వస్తున్న సినిమా విశ్వంభర ఈ సినిమాను యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. ఆషిక రంగనాథ్, ఈషా చావ్లా లాంటి హీరోయిన్స్ కూడా సినిమాలో ఇంపార్టెంట్ రోల్స్ ప్లే చేస్తున్నారని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా రిలీజ్ విషయంలో మెగా ఫ్యాన్స్ ఎంత ఆసక్తిగా ఉన్నారో సినిమా అంతకంత లేట్ అవుతూ వస్తుంది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమా అసలైతే ఈ సంక్రాంతికి రిలీజ్ అవ్వాల్సింది కానీ చరణ్ సినిమా కోసం అది వాయిదా వేశారు. సినిమా పూర్తైందని ఓ పక్క మేకర్స్ అంటూనే వి.ఎఫ్.ఎక్స్ వర్క్ పని ఇంకా ఉందని అంటున్నారు. విశ్వంభర సినిమాలో గ్రాఫిక్స్ కి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు. అందుకే సినిమా వి.ఎఫ్.ఎక్స్ విషయంలో ఎక్కడ రాజీ పడట్లేదని తెలుస్తుంది. హాలీవుడ్ టీం తో విశ్వంభర గ్రాఫిక్స్ వర్క్ చేయిస్తున్నారని తెలుస్తుంది. ఈ సినిమాకు అవే చాలా కీలకమని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమా వి.ఎఫ్.ఎక్స్ లేట్ అయితే సినిమా ఈ ఇయర్ రిలీజ్ కష్టమే అని అంటున్నారు.అంతేకాదు మెగా స్టార్ 156వ సినిమాగా రాబోతున్న విశ్వంభర సినిమా కన్నా 157వ సినిమాగా చేస్తున్న అనిల్ రావిపూడి డైరెక్షన్ లో సినిమా ముందు రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందట. విశ్వంభర సినిమా విషయంలో డైరెక్టర్ వశిష్టకు మెగా బాస్ ఫ్రీ హ్యాండ్ ఇచ్చినట్టు టాక్. సినిమాను అతను ఎలా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాడో అప్పటిదాకా తన సపోర్ట్ ఇచ్చేలా చూస్తున్నార్ట. అందుకే వశిష్ట కూడా విశ్వంభర మీద ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నాడని తెలుస్తుంది. సో విశ్వంభర సినిమా సంక్రాంతి మిస్సైంది సమ్మర్ ని మిస్ చేస్తుంది అని లెక్కలేసుకుంటున్న మెగా ఫ్యాన్స్ కి ఈ ఇయర్ సినిమా రిలీజ్ కష్టమే అన్న ఆలోచన మేకర్స్ లో ఉన్నట్టు తెలుస్తుంది. ఇది కచ్చితంగా మెగా ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేసే విషయమే అని చెప్పొచ్చు. ఒకవేళ విశ్వంభర లేట్ అయినా కూడా అనిల్ రావిపూడి సినిమా మాత్రం అనుకున్నట్టుగా 2026 సంక్రాంతికి రిలీజ్ ప్లాన్ ఉందని తెలుస్తుంది. మరి చిరు సినిమాల రిలీజ్ విషయంలో క్లారిటీ ఎప్పుడు వస్తుందో చూడాలి. విశ్వంభర, అనిల్ రావిపూడి సినిమా ఈ రెండి మీద మెగాస్టార్ మాత్రం సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడని తెలుస్తుంది. ఇలానే వి.ఎఫ్.ఎక్స్ వర్క్ పెండింగ్ వల్ల మరో స్టార్ సినిమా కూడా రిలీజ్ ఎప్పుడన్న సందిగ్ధ పరిస్థితిలో ఉంది. రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమాకు కూడా వి.ఎఫ్.ఎక్స్ వర్క్ వల్లే సినిమా రిలీజ్ లేట్ అవుతుందని టాక్. మారుతి కూడా వి.ఎఫ్.ఎక్స్ వర్క్ విషయంలో క్లారిటీ మిస్ అవుతున్నాడని చెప్పుకుంటున్నారు.

## అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?



గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారి ప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు. ఈ సమయంలో ఆమె బయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం. అవును... గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు... హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి. ప్రస్తుతం ఆమెను ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ డిటెక్టివ్ బ్రాంచ్ కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితం ఆధారంగా రూపొందించిన "ముజిబ్ ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్" సినిమాలో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పాత్రను నుస్రత్ ఫరియా పోషించారు. 2023లో విడుదలైన ఈ చిత్రం సంచలనం సృష్టించింది.

## క్రిస్ మస్ టార్గెట్ తో మెగా ప్రిన్స్..?



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెరీర్ చాలా ఇబ్బందికరంగా ఉంది. ఓ పక్క మిగతా హీరోలంతా కూడా వరుస సక్సెస్ లతో దూసుకెళ్తుంటే వరుణ్ తేజ్ మాత్రం చాలా వెనకపడ్డాడు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెరీర్ చాలా ఇబ్బందికరంగా ఉంది. ఓ పక్క మిగతా హీరోలంతా కూడా వరుస సక్సెస్ లతో దూసుకెళ్తుంటే వరుణ్ తేజ్ మాత్రం చాలా వెనకపడ్డాడు. గద్దలకొండ గణేష్ తర్వాత వరుణ్ తేజ్ సినిమా ఏది కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. చివరగా వచ్చిన మట్కా సినిమా అయితే డిజాస్టర్ అనిపించుకుంది. ప్రతి హీరోకి ఒక సెపరేట్ స్టైల్ ఉంటుంది. ఐతే కమర్షియల్ చట్రంలో ఇరుక్కోకూడదు అనే ఆలోచనతో కొత్త కథలతో తన ప్రయత్నాలు చేస్తున్నాడు వరుణ్ తేజ్. కానీ అతని ప్రయత్నాలన్నీ రివర్స్ అవుతున్నాయి. అందుకే ఈసారి ఒక ఎంటర్టైనర్ తో ప్రేక్షకుల ముందుకు రావాలని ఫిక్స్ అయ్యాడు. ఐతే ఎంటర్టైనింగ్ సినిమా అయినా అందులో కూడా ఏదో ఒక కొత్త అటెంప్ట్ అనిపించేలా ఉండాలని కొరియన్ హర్రర్ కామెడీ డ్రామా సినిమాతో వస్తున్నాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ రోజు నుంచే ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఇండో కొరియన్ హర్రర్ థ్రిల్లర్ గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినీఅ విషయంలో వరుణ్ తేజ్ సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడని తెలుస్తుంది. మేర్లపాక గాంధీ కూడా ఈసారి పక్కా హిట్ టార్గెట్ తో ఈ సినిమా చేస్తున్నాడని టాక్. ఐతే ఇప్పటికే షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఇయర్ ఎండింగ్ కి రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారట. అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీని క్రిస్ మస్ బరిలో దించేలా చూస్తున్నారట. వరుణ్ తేజ్ మేర్లపాక గాంధీ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమాకు కొరియన్ కనకరాజు అనే టైటిల్ ని పెట్టే ఆలోచనలో ఉన్నారట. సినిమాలో వరుణ్ తేజ్ తో పాటు కమెడియన్ సత్య కూడా ఫుల్ లెంగ్త్ రోల్ తో అలరిస్తాడని తెలుస్తుంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కి ఎలాగైనా హిట్ ఇచ్చేలా ఈ సినిమా ప్లాన్ చేస్తున్నారట. మరి వరున్ తేజ్ కి ఈ సినిమా ఆశించిన సక్సెస్ అందిస్తుందా లేదా అన్నది చూడాలి. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందించనున్నారు. థ్రిల్లర్ సినిమాలకు థమన్ బిజిఎం సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది.

## 'సింగిల్' బాక్సాఫీస్: రెండో వారం కూడా అదే దూకుడు



శ్రీ విష్ణు నటించిన 'సింగిల్' సినిమా బాక్సాఫీస్ వద్ద రెండో వారంలోనూ దూసుకెళ్తోంది. శ్రీ విష్ణు నటించిన 'సింగిల్' సినిమా బాక్సాఫీస్ వద్ద రెండో వారంలోనూ దూసుకెళ్తోంది. మే 9న విడుదలైన ఈ చిత్రం, రెండో వారంలో కూడా మంచి ఆక్యుపెన్సీ నమోదు చేసుకోవడం విశేషం. ఇక శనివారం బుక్ మై షోలోనే 32,460 టికెట్స్ అమ్ముడవ్వడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే రూ. 25 కోట్ల గ్రాస్‌ను అందుకుని, ఆదివారం బ్లాక్‌బస్టర్ డే కోసం సిద్ధమవుతోంది. 'సింగిల్' సినిమా ఒక ఫన్ రైడ్ ఎంటర్‌టైనర్‌గా మొదటి వారం నుంచే ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ సినిమా కథలో ఒక యువకుడి జీవితంలో ఎదురైన సవాళ్లు, అతని ప్రేమ కథను కామెడీ, ఎమోషన్స్‌తో మిక్స్ చేసి చూపించారు. శ్రీ విష్ణు నటన, సినిమాలోని ఫన్ ఎలిమెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇటీవల రిలీజ్ అయిన సినిమాలు కూడా పెద్ద ఆకర్షించకపోవడంతో, 'సింగిల్' రెండో వారంలోనూ థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకెళ్తోంది. రెండో వారంలో శనివారం బుక్ మై షోలో 32,460 టికెట్లు అమ్ముడవడం 'సింగిల్' సినిమా క్రేజ్‌ను చూపిస్తోంది. ఈ సినిమా ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో రూ. 15 కోట్ల గ్రాస్ ను సాధించిందని, మరో రూ. 7 కోట్ల గ్రాస్‌ను ఇతర ఏరియాల నుంచి అందుకుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఆదివారం మరింత ఎక్కువ టికెట్ సేల్స్‌తో మరో బ్లాక్‌బస్టర్ డే సాధించేలా కనిపిస్తోంది. సినిమాలో శ్రీ విష్ణుతో పాటు కేతికా శర్మ, ఇవనా, వెన్నల కిషోర్ వంటి నటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా కార్తిక్ రాజు దర్శకత్వం వహించారు. ఇక సినిమా కామెడీ, ఎమోషనల్ సన్నివేశాలు, యూత్‌ఫుల్ ఎలిమెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయని, శ్రీ విష్ణు నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచిందని ప్రేక్షకులు అంటున్నారు. మొత్తంగా, 'సింగిల్' సినిమా రెండో వారంలోనూ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తూ, శ్రీ విష్ణు కెరీర్‌లో మరో హిట్‌ను అందుకుంది. ఇప్పటికే బ్రేక్ ఈవెన్ కూడా ఫినిష్ అయ్యింది. అన్ని ఏరియాల్లో కూడా డిస్ట్రిబ్యూటర్స్ ప్రాఫిట్స్ సాధించినట్లు తెలుస్తోంది. శ్రీ విష్ణు ఎలాంటి సినిమా చేసినా కూడా బాక్సాఫీస్ వద్ద మినిమమ్ కలెక్షన్స్ అందుకుంటాయి అని మరోసారి రుజువైంది. ఇక సినిమా మిగతా రోజుల్లో మరెన్ని రికార్డులు బద్దలు కొడుతుందో చూడాలి.

## 2025 లో ఒకే ఒక్కడులా అమ్మడు విధ్వంసం!



విరూపాక్ష తర్వాత సంయుక్తా మీనన్ అలజడే కనిపించలేదు. చెప్పుకోవడానికి రెండు సినిమాలు చేసింది గానీ అవి ఎప్పుడు రిలీజ్ అయ్యాయో కూడా తెలియదు. విరూపాక్ష తర్వాత సంయుక్తా మీనన్ అలజడే కనిపించలేదు. చెప్పుకోవడానికి రెండు సినిమాలు చేసింది గానీ అవి ఎప్పుడు రిలీజ్ అయ్యాయో కూడా తెలియదు. ఫ్లాప్ చిత్రాలు కావడంతో వాటి గురించి ప్రచారంలోకి రాలేదు. అయితే విరూపాక్ష లాంటి 100 కోట్ల వసూళ్ల సినిమా ఉన్నా తదుపరి అవకాశాలు అందుకోవడంలో మాత్రం విఫలమైంది. అందుకు అమ్మడి స్వయంకృపరాధం కూడా కొంత ఉంది. విరూపాక్ష సక్సెస్ తర్వాత సంయుక్తా మీనన్ లేడీ ఓరియేంటెడ్ కథలపై ఆసక్తి మళ్లించింది. సీరియస్ గా ప్రయత్నాలు చేసింది. కానీ ఛాన్సులివ్వలేదు. ఈ క్రమంలో వచ్చిన కొన్ని హీరోయిన్ అవకాశాలు వదులుకుంది. అలా కొంత గ్యాప్ ఏర్పడింది. దీంతో సంయుక్తా మీనన్ ఏమైపోయిందంటూ చర్చకు దారి తీసింది. మరో భాషలో బిజీగా ఉంటే ? టాలీవుడ్ ని లైట్ తీసుకుందనుకోవచ్చు. కానీ అక్కడా ఎలాంటి ఛాన్సులు రాలేదు. గత ఏడాది లవ్ మీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ సినిమా గురించి చాలా మందికి తెలియ దు. ఈ ఏడాది మాత్రం ఒక్క చిత్రంతోనే అలరించే అవకాశం ఉంది. మిగిలిన చిత్రాలన్నీ వచ్చే ఏడాది మాత్రమే రిలీజ్ అవుతున్నాయి. సినిమాల సంఖ్య మాత్రం ఎక్కువగానే ఉంది. బాలీవుడ్ లో మహారాణీ క్వీన్ ఆఫ్ క్వీన్స్ లో నటిస్తోంది. ఇదే బాలీవుడ్ లో డెబ్యూ చిత్రం. అలాగే నిఖిల్ సరసన పాన్ ఇండియా చిత్రం స్వయంభులో నటిస్తోంది. నారీ నారీ నడుమ మురారీ హైందవ చిత్రాలతో పాటు మాలీవుడ్ లో రామ్ లో నటిస్తోంది. ఇవన్నీ కూడా వచ్చే ఏడాది రిలీజ్ అవుతున్నాయి. ఈ ఏడాది మాత్రం అఖండ 2తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో నటసింహ బాలకృష్ణకు జోడీగా నటిస్తోంది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తోన్న సినిమాపై పాన్ ఇండియాలో భారీ అంచనాలున్నాయి.

## ఆర్సీ 16 స్టోరీపై మరో ట్విస్ట్ ఇచ్చిన బాబు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన చరణ్ లుక్...మాస్ అప్పిరియన్స్ తో ఇది పక్కా మాస్ చిత్రమని తెలి పోయింది. మాస్ కంటెంట్కి క్రికెట్..కుస్తీ ఆటల నేపథ్యాన్ని జోడించడంతో కంటెంట్ ఆసక్తికరంగా మారిం ది. పీరియాడిక్ చిత్రంగా ఫోకస్ అవుతుంది. ఇదంతా అందరికీ తెలిసిందే. మరి సినిమాకు కీలకమైన అంశం ఏది? సెంట్రల్ పాయింట్ ఏది? అంటే బుచ్చిబాబు మరో కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చాడు.సినిమాకు సంబంధించి అసలు పాయింట్ క్రికెట్ క్రీడ నేపథ్యం కాదని... కథలో బలమైన ఎమోషన్ అన్నదే సెంట్రల్ పాయింట్ గా రివీల్ చేసాడు. అది చరణ్ పాత్రను బలంగా ఆవహించి ఉంటుదన్నాడు. సినిమా లో హీరో పాత్ర చాలా బలంగా ఉంటుందని... ఆ పాత్రలో ఎమోషన్ పీక్స్ లో ఉంటుందని..చరణ్ ఇంత వరకూ ఇలాంటి స్ట్రాంగ్ ఎమోషన్ ఏ సినిమాలో చూపించి ఉండరని ధీమా వ్యక్తం చేసాడు.చరణ్ రియల్ క్యారక్టరైజేషన్ కి కొన్ని దగ్గర పోలికలు ఉంటాయన్నారు. బుచ్చిబాబు ఎమోషన్ అనే పాయింట్ తోనే కథను నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. ఉప్పెన లోనూ తండ్రీ-కూతురు మధ్య బలమైన ఎమోషన్ చూపించాడు. ప్రేమకు- లైంగిక కోరికకు ఎలాంటి సంబంధం లేదని..ప్రేమ అనేది కేవలం మనసుకు మాత్రమే సంబంధించిందని బలంగా చెప్పాడు. అది ఎంతో కన్విన్సింగ్ గానూ ఉంది.పెద్దిలో కూడా ఎమోషన్ అనే పాయింట్ ని బేస్ చేసుకునే కథను అల్లినట్లు అతడి మాటల్లో అర్థమ వుతుంది. ఇక ఆన్ సెట్స్ లో చరణ్ వేరుగా ఉంటారన్నారు. కెమెరా ముందుకొస్తే భిన్నమైన చరణ్ ని చూస్తామన్నారు. తాను టేక్ ఒకే చేసినా మరో టేక్ అంటూ ఒత్తిడి తెస్తాడని...సీన్ విషయంలో చరణ్ పర్ఫెక్షన్ ఎంతో బాగుంటుందన్నాడు. ఇలాంటి నటులు చాలా అరుదుగా ఉంటారన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559